

# జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 132 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 09, ఏప్రిల్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




## దిల్‌సుఖ్ నగర్ బాంబ్ బ్లాస్ట్ కేసులో సంచలన తీర్పు

బాంబు పేలుళ్ల ముష్కరులకు ఉరి ఖరారు
ఎన్ఐ కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు
అప్పీల్‌ను తిరస్కరిస్తూ..ఉరిశిక్ష వేసిన హైకోర్టు

2



## 25 ఏళ్లు పూర్తిచేసుకున్న పార్టీ బిఆర్ఎస్

టిడిపి తరవాత తమదే సీనియర్ పార్టీ
ఏడాది పాటు పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు
ప్రధాన ప్రతిపక్ష పాత్రను బాధ్యతగా పోషిస్తున్నాం
సెంట్రల్ వర్సిటీ భూములపై విద్యార్థులే పోరాడారు
కెసిఆర్‌పై కేసులు ఎలా పెటాలన్న ఆలోచనలో ప్రభుత్వం
మీడియా చిట్‌చాట్‌లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

2



ధర్మం...ధర్మమే...
అధర్మం... అధర్మమే..

ధర్మం అధర్మం కాదు....
అధర్మం ధర్మం కాదు..

నీతీ నియమాలను సంపుకొని బతుకకండి

పాస్టర్ అజయ్ బాబు అక్రమ అరెస్టు పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్యను బలపరుస్తుంది

ఇరు రాష్ట్రాలలో చట్టాలకు న్యాయస్థానాలకు విలువ లేకుండా చేస్తున్నారు

పాస్టర్ ను హతమార్చిన చోట తన ఫోను ఒకే స్థలంలో ఎంతసేపు ఉంది

మతోన్మాదుల లిస్టులో ఇంకెంత మంది పాస్టర్లు ఉన్నారు

ప్రభుత్వాలు ఏదైతే తలపెడతాయో వాటిని తప్పకుండా ఎదుర్కోవాల్సి వస్తుంది

కేంద్రం దేశాన్ని నాశనం చేస్తుంది

పాస్టర్ను చంపడానికి గల కారణాలు ఏమిటి

పాస్టర్ ఫోన్ నెంబర్ ఆధారంగా బ్యాంకు స్టేట్మెంట్ పరిశీలించండి

కిరాయి హంతకులను సుఫారీ మాట్లాడింది ఎవరు

డాక్టర్ బరిగెల శివ



# దేవుని ఉగ్రతకు కారణం కాకండి ?



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, ఛైర్మన్

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

మంచి పోరాటం పోరాడితిని నా పరుగు కడ ముట్టించితిని ఇకపై నా కొరకు నీతి కిరీటం ఉంచబడేను అనే విధంగా తన క్రైస్తవ జీవిత సాక్షాన్ని నిలబెట్టుకొని.... నిరూపించుకొని తను నమ్మిన దేవుని రాజ్యం.... దైవ సిద్ధాంతం ....కోసం కిరాతకంగా హతమార్చబడిన పాస్టర్ ప్రవీణ్ పగడాల జీవిత చరిత్రను ప్రపంచ దేశాలు చదువుతుండడం క్రైస్తవ సమాజం గర్విస్తుందని డాక్టర్ బరిగెల శివ గర్వించారు. బలహీనుణ్ణి బలవంతుడు కొడితే బలవంతుణ్ణి భగవంతుడు కోడుతాడన్నది ఎవరు నమ్మిన నమ్మకపోయినా పచ్చి నిజమన్నారు. పాస్టర్ అజయ్ బాబును అక్రమంగా అరెస్టు చేయడం ఏదైతే ఉందో దాన్ని బట్టి చూస్తే పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య దినదినానికి బలపరచబడుతుందని క్రైస్తవ సమాజం దానిని బలంగా నమ్మడంలో ఏ మాత్రం సందేహం లేదన్నారు. ప్రతి మనిషి జీవితంలో దైవత్వం దాగి ఉంటుందని మనుషుల

- మిగతా 2లో..

# పవన్ కళ్యాణ్‌కు ప్రధాని మోడీ ఫోన్



**కొడుకు ప్రమాద ఘటనపై ఆరా ధైర్యంగా ఉండాలని అభయం**

**అమరావతి,ఏప్రిల్8(జై భీమ్ న్యూస్) :**

జనసేన అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరామర్శించారు. సింగపూర్‌లో పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ గాయపడిన విషయం తెలుసుకున్న ప్రధాని మోదీ ఆయనకు ఫోన్ చేశారు. మార్క్ శంకర్ ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం ఏ విధంగా జరిగిందో తెలుసుకుని మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి ధైర్యం చెప్పారు. సింగపూర్‌లో ఎటువంటి సహాయం కావాలన్నా తాను సిద్ధంగా ఉన్నానని అ÷-నారు. కాగా, సింగపూర్‌లోని రివర్ వ్యాలీలో పవన్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ చదువుకుంటున్న విషయం తెలిసిందే. అయితే శంకర్ చదువుతున్న స్కూల్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో 15 నుంచి 19 మంది విద్యార్థులకు గాయాలు అవ్వగా.. ఓ బాలుడు మృతిచెందాడు. మార్క్ శంకర్ కాళ్లు, చేతులకు గాయాలు అయ్యాయి. అగ్నిప్రమాదం కారణంగా ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లింది. అందిరినీ హుటాహుటిన ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. అయితే శంకర్ ఆరోగ్య పరిస్థితిపై ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ.. మార్క్ శంకర్ ఆరోగ్యం నిలకడగా ఉందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఏదైనా సమాచారం ఉంటే తాము తెలియ చేస్తామని అభిమానులకు తెలిపారు.

# మంచు ఫ్యామిలీలో మరోసారి విభేదాలు

**మంచు విష్ణుపై మనోజ్ ఫిర్యాదు**

**హైదరాబాద్,ఏప్రిల్8(జై భీమ్ న్యూస్):**

మరోసారి మంచు ఫ్యామిలీలో విభేదాలు భగ్గుమన్నాయి. మంచు ఫ్యామిలీలోని సభ్యులు మరోసారి పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కారు. మంగళవారం నార్సింగి పోలీస్ స్టేషన్‌లో సోదరుడు మంచు విష్ణుపై మంచు మనోజ్ ఫిర్యాదు చేశారు. తన కుమార్తె బర్త్ డే నేపథ్యంలో తన కుటుంబం రాజస్థాన్ వెళ్లిందని.. ఆ సమయంలో తన ఇల్లు ధ్వంసం చేశారని తన ఫిర్యాదులో మంచు మనోజ్ పేర్కొన్నారు. తాను ఇంట్లో లేని సమయంలో తన కారుతోపాటు వస్తువులను సైతం దొంగిలిం చాడని తెలిపారు. జల్‌పల్లిలోని ఇంటిలో సైతం 150 మంది చొరబడి విధ్వంసం సృష్టించారని ఆ ఫిర్యాదులో స్పష్టం చేశారు. తన ఇంటిలోని విలువైన వస్తువులతోపాటు కార్లను కూడా ఎత్తుకొని వెళ్లారని మంచు మనోజ్ స్పష్టం చేశారు. అయితే తన ఇంటి నుంచి చోరీ అయిన కార్లు విష్ణు కార్యాలయంలో లభ్యమైనాయని పేర్కొన్నారు. తన ఇంట్లోకి గోడలు దూకి వచ్చి కార్లను ఎత్తుకొని వెళ్లారని చెప్పారు. అంతేకాదు.. ముఖ్యమైన వస్తువులన్నింటిని పగల కొట్టి విధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తన ఇంట్లో జరుగుతోన్న పరిణామాలపై తండ్రి మోహన్ బాబుతో మాట్లాడేందుకు ప్రయత్నించానన్నారు. కానీ తన తండ్రి అందుబాటు-లోకి రాలేదన్నారు. ఈ కేసులో తనకు న్యాయం చేయమని పోలీసులను కలిసి విజ్ఞప్తి చేశానని మంచు మనోజ్ తెలిపారు.



# తెలంగాణలో రాగల మూడురోజుల పాటు వర్షాలు

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక**

5



# భూ కబ్జాలు నిరూపిస్తే రాజీనామా చేస్తా



**బిఆర్ఎస్‌కు కడియం శ్రీహరి సవాల్**

**జనగామ,ఏప్రిల్8(జై భీమ్ న్యూస్):**

భూ కబ్జాలు నిరూపిస్తే రాజీనామా చేస్తానని బిఆర్ఎస్‌కు కడియం శ్రీహరి సవాల్ విసిరారు. తనపై వచ్చిన భూకబ్జా ఆరోపణలను స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తిప్పికొట్టారు. బిఆర్ఎస్ నేతలు చేస్తున్న కుట్రలుగా అభివర్ణించారు. భూ కబ్జాలను నిరూపించాలని సవాల్ చేశారు. దేవునూరు గుట్టలను ఆక్రమిస్తున్నారంటూ భారాస నేతలు చేసిన ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. దీనిపై ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదు. 2వేల ఎకరాలు కబ్జా చేశానంటూ ఎలాంటి ఆధారాలు లేకుండా దుష్ప్రచారం చేస్తున్నారు. బినామీలకు భూములు అప్పగించేందుకు యత్నిస్తున్నానంటూ తప్పుడు ప్రచారం జరుగుతోంది. నేను కబ్జా చేసినట్లు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, రాజయ్య ఇంట్లో గులాంగా పనిచేస్తా. ఆరోపణలు నిరూపించలేకపోతే వారు నాకు గులాంగా ఉంటారా? తప్పుడు ఆరోపణలపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటా అని కడియం శ్రీహరి అన్నారు. తన విమర్శలను తట్టుకోలేక ఎదురుదాడి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎవరేమిటో ప్రజలకు బాగా తెలుసుని అన్నారు.

# మార్క్ శంకర్‌కు గాయాలు

**క్షేమంగానే ఉన్నాడంటూ స్పందించన చిరంజీవి**

**హైదరాబాద్,ఏప్రిల్8(జై భీమ్ న్యూస్):**



డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ గాయాలపాలయ్యాడు.. అస్వస్థతకు గురికావడంతో ఆస్పత్రిలో చేర్చారు.. సింగపూర్‌లో జరిగిన ఈ ఘటనతో పవన్ కల్యాణ్ ఫ్యాన్స్, జనసేన శ్రేణులు ఆందోళనలో ఉండగా.. పవన్ కల్యాణ్ కుమారుడికి గాయాలపై మెగాస్టార్ చిరంజీవి స్పందించారు.. 8 ఏళ్ల మార్క్ శంకర్ ప్రస్తుతం బాగానే ఉన్నాడని తెలిపారు.. మార్క్ శంకర్ కాళ్లకు స్వల్ప గాయాలయ్యాయని చిరంజీవి తెలిపారు. సింగపూఖలోని రివర్‌వాలీ ప్రాంతంలో వున్న టొమోటో కుకింగ్ స్కూల్‌లో చదువుకుంటున్నాడు .. చిన్న పిల్లలకు వంటల పాఠాలు చెప్పే స్కూల్‌గా పాపులర్ అయ్యింది టొమోటో కుకింగ్ స్కూల్.. అయితే, ఉదయం ఈ స్కూల్‌లో ప్రమాదం చోటు- చేసుకుంది.. అగ్ని ప్రమాదంలో పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్‌తో పాటు మరో 14 మంది చిన్నారులు, నలుగురు పెద్దవాళ్లు తీవ్రంగా గాయపడ్డారు.. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.. ఇక, మన్యం పర్యటనలో ఉన్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. తన పర్యటనను కుదించుకుని.. హుటాహుటిన విశాఖపట్నం నుంచి సింగపూర్ బయల్దేరేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు..

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# దిల్‌సుఖ్ నగర్ బాంబ్ బ్లాస్ట్ కేసులో సంచలన తీర్పు

**బాంబు పేలుళ్ల ముష్కరులకు ఉరి ఖరారు**
**ఎన్ఐ కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు**
**అప్పీల్‌ను తిరస్కరిస్తూ..ఉరిశిక్ష వేసిన హైకోర్టు**

**హైదరాబాద్,ఏప్రిల్9(జై భీమ్ న్యూస్):**

దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ బాంబు బ్లాస్ట్ కేసులో తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. ఈ కేసులో నిందితులను దోషులుగా నిర్ధారించిన హైకోర్టు.. వారు వేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న ఐదుగురు దోషులకు ఉరిశిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించింది. ట్రయల్ కోర్ట్ ఇచ్చిన తీర్పును జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ శ్రీసుధతో కూడిన ధర్మాసనం ధర్మాసనం సమర్థించింది. అలాగే ఉరిశిక్షను ఖరారు చేసింది. సుమారు 45 రోజుల పాటు హైకోర్టు సుదీర్ఘంగా విచారణను జరిపింది. 2016 డిసెంబర్ 13న ఐదుగురు నిందితులను దోషులుగా గుర్తించి ఉరిశిక్ష విధిస్తూ ఎన్ఐఏ కోర్టు తీర్పు ఇచ్చింది. అయితే ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో నిందితులు సవాల్ చేశారు. విచారణ జరిపిన ధర్మాసనం.. తీర్పును రిజర్వ్ చేసింది. మంగళవారం తీర్పును వెల్లడించింది. బాంబ్ బ్లాస్ట్‌లో వీరి కుట్రను గుర్తించి దోషులుగా తేల్చింది. ఈ ఐదుగురికి ఉరిశిక్ష ఖరారు చేస్తూ హైకోర్టు ధర్మాసనం తీర్పును వెల్లడించింది. పేలుళ్లకు పాల్పడ్డ ఐదుగురికి ఉరి శిక్ష సరైనదేనని సంచలన తీర్పునిచ్చింది. 2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో పేలుళ్లు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 130 మందికి గాయాలు అయ్యాయి. ఈ విషాద ఘటన నగర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. 2016లో ఫాస్ట్‌ట్రాక్‌కోర్టు యాసిన్ భత్కల్ సహా ఐదుగురికి ఉరిశిక్ష విధించింది. అయితే కింది కోర్టు తీర్పుపై ముద్దాయిలు హైకోర్టును ఆశ్రయించారు. ప్రధాన నిందితుడు రియాజ్‌భత్కల్ ఇప్పటికి పరారీలో ఉన్నాడు. ఈ జంట పేలుళ్లకు ప్రధాన కారకుడైన యాసిన్ భత్కల్ అని పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. 2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్‌లోని బస్టాపులో, మిర్చిపాయింట్ వద్ద జరిగిన జంట పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 131 మంది గాయపడ్డారు. ఉరిశిక్ష పడిన నిందితుల్లో అసదుల్లా అక్తర్ అలియాస్ హడ్డి, జియా ఉర్ రహమాన్ అలియాస్ వఘాస్ అలియాస్ నబీల్ అహమ్మద్, మహ్మద్ తహసీన్ అక్తర్ అలియాస్ హసన్ అలియాస్ మోను, యాసిన్ భత్కల్ అలియాస్ షారూఖ్, అజాజ్ షేక్ అలియాస్ సమర్ ఆర్మాన్ తుండె అలియాస్ సాగర్ అలియాస్ ఐజాజ్ సయ్యద్ షేక్ ఉన్నారు. అనంతరం ఉరిశిక్ష ధ్రువీకరణ నిమిత్తం ఎన్ఐఏ కోర్టు తీర్పును హైకోర్టుకు నివేదించింది. దీంతోపాటు ఐదుగురు నిందితులు కింది కోర్టు తీర్పును రద్దు చేయాలని కోరుతూ అప్పీళ్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ పి.శ్రీసుధలతో కూడిన ధర్మాసనం సుమారు 45 రోజులపాటు సుదీర్ఘ విచారణ జరిపి తీర్పు వాయిదా వేసింది. నేడు ఎన్ఐఏ కోర్టు తీర్పును సమర్థిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# అచ్చంపేట ఎస్‌బిఐలో భారీ అవినీతి

**రైతుల ఖాతాల నుంచి కోటిన్నర కాజేసిన ఉద్యోగి**
**పోలీసులకు ఫిర్యాదుతో ఉద్యోగి సస్పెన్షన్**

**అచ్చంపేట,ఏప్రిల్9(జై భీమ్ న్యూస్):**

నాగర్ కర్నూల్ జిల్లాలో ఎస్బీఐ బ్యాంకు మేనేజర్ చేతివాటం వెలుగుచూసింది. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం కేంద్రంలోని ఎస్ బిఐ ఉద్యోగి బాగోతం వెలుగులోకి వచ్చింది. 45 మంది రైతుల ఖాతాల నుంచి కోటిన్నర రూపాయలను బ్యాంకు ఉద్యోగి కిరణ్ తన ఖాతాకు మళ్లించాడు. దీంతో రైతులు తమ ఖాతాల నుంచి డబ్బులు మాయం కావడంతో బ్యాంకు మేనేజర్ కు సమాచారం ఇవ్వడంతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బ్యాంకు ఉన్నతాధికారుల కిరణ్‌ను సస్పెండ్ చేశారు. రైతుల నిలదీతతో డబ్బులు తిరిగి జమ చేస్తామని బ్యాంకు మేనేజర్ హామీ ఇచ్చాడు. చేతివాటం ప్రదర్శించి కోట్లు కొల్లగొట్టిన ఎస్బీఐ బ్యాంకు ఉద్యోగి కిరణ్, బ్యాంకు ఖాతాదారులైన 45 మంది రైతుల సొమ్ము కోటిన్నర తన ఖాతాలోకి మళ్లించుకున్నాడు. తమ ఖాతాల్లోని డబ్బు మాయం అవడంపై రైతులు బ్యాంకు మేనేజర్ ను నిలదీశారు. ఏవో కారణాలు చెప్తూ.. నేడు, రేపు అంటూ తప్పును కప్పిపుచ్చేందుకు బ్యాంకు మేనేజర్ ప్రయత్నం చేశాడు. రైతులు నిలదీయడంతో త్వరలోనే డబ్బులు ఖాతాలో జమ చేస్తానని బ్యాంకు మేనేజర్ హామీ ఇచ్చాడు. రోజులు గడుస్తుండడంతో ఆందోళనకు గురైన ఖాతాదారులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టినట్లు తెలిపారు. రైతుల సొమ్ము కోటిన్నర తన ఖాతాలోకి మళ్లించుకున్న ఉద్యోగి కిరణ్ ను అధికారులు సస్పెండ్ చేశారు.

# ఆర్టీసీ బస్సు బోల్తా: ఐదుగురికి గాయాలు

**హనుమకొండ,ఏప్రిల్9(జై భీమ్ న్యూస్):**

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం చింతగట్టు రింగురోడ్డు వద్ద ఓ ఆర్టీసీ బస్సు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఐదుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడగా, మరో 15 మందికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. బస్సు ఒంగోలు నుంచి ఆదిలాబాద్ వెళ్తుండగా మంగళవారం తెల్లవారుజామున 3.30 గంటలకు ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు.

# తమిళనాడు గవర్నర్ తీరుపై సుప్రీం ఆగ్రహం

**బిల్లులన్నీ ఆమోదం పొందినట్లుగా ప్రకటన**
**తమిళనాడు ప్రభుత్వానికి పెద్ద ఊరట**

**న్యూఢిల్లీ,ఏప్రిల్8(జై భీమ్ న్యూస్):**

తమిళనాడు శాసనసభ పంపిన పది బిల్లులను గవర్నర్ రిజర్వ్‌లో పెట్టుకోవడం అక్రమం అని, న్యాయ వ్యతిరేకమైందని, అందుకే ఆ చర్యలను పక్కన పెడుతున్నామని, ఆ బిల్లులను గవర్నర్‌కు సమర్పించిన నాటి నుంచి వాటికి క్లియరెన్స్ దక్కినట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది. తమ బిల్లులకు గవర్నర్ అనుమతి ఇవ్వడం లేదని తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటీషన్‌పై కోర్టు తాజా ఆదేశాలు జారీ చేసింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో గవర్నర్ల చాలా చురుకుగా పనిచేయాలని కోర్టు పేర్కొన్నది. ఓ స్నేహితుడిగా, మార్గదర్శిగా, తత్వవేత్తగా గవర్నర్ పనిచేయాలని కోర్టు సూచించింది. రాజకీయ ప్రేరణతో ఆయన పనిచేయరాదు అని ధర్మాసనం తెలిపింది. సమస్యలు పరిష్కరించడంలో గవర్నర్ ఓ దూతలా ఉండాలని, ఓ ఉత్ప్రేరకంగా పనిచేయాలని కోర్టు చెప్పింది. రాజ్యాంగ విలువల్ని గవర్నర్లు రక్షించాలని 2020 నుంచి 2023 వరకు సుమారు 12 బిల్లలను తమిళనాడు అసెంబ్లీ.. గవర్నర్ అనుమతి కోసం పంపింది. కానీ గవర్నర్ ఆ బిల్లులను నిరవధికంగా వాయిదా వేశారు. దీంతో ఆ బిల్లుల అనుమతి కోరుతూ తమిళనాడు సర్కారు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే 2023 నవంబర్‌లో రెండు బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం పంపగా, మరో 10 బిల్లులు గవర్నర్ వద్దే ఉండిపోయాయి. అయితే కొన్ని రోజుల వ్యవధిల్లో మళ్లీ ఆ పది బిల్లులను రాష్ట్ర శాసనసభలో పాస్ చేయించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్ అనుమతి కోరుతున్నట్లు- తమిళనాడు సర్కారు తన పిటీషన్‌లో సుప్రీంకు తెలిపింది.

# 25 ఏళ్లు పూర్తిచేసుకున్న పార్టీ బిఆర్ఎస్

**టిడిపి తరవాత తమదే సీనియర్ పార్టీ**
**ఏడాది పాటు పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు**
**ప్రధాన ప్రతిపక్ష పాత్రను బాధ్యతగా పోషిస్తున్నాం**
**సెంట్రల్ వర్సిటీ భూములపై విద్యార్థులే పోరాడారు**
**కెసిఆర్‌పై కేసులు ఎలా పెటాలన్న ఆలోచనలో ప్రభుత్వం**
**మీడియా చిట్‌చాట్‌లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్**

**హైదరాబాద్,ఏప్రిల్8(జై భీమ్ న్యూస్):**

తెలుగునాట విజయవంతంగా 25 ఏండ్లు పూర్తి చేసుకున్న రెండు పార్టీలు బీఆర్ఎస్, టీ-డీపీ మాత్రమే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. అందుకే ఏడాది పాటు సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహిస్తామని కేటీ-ఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ చేశారు. వరంగల్ ఎల్కతుర్తిలో ఎలాంటి ట్రాఫిక్ లేకుండా.. ప్రజలకు ఇబ్బంది కాని ప్రాంతంలో సభ నిర్వహణ జరుగుతుంది. 1200 ఎకరాల్లో పార్కింగ్‌తో పాటు- సభ ఏర్పాట్లు అన్ని ఘనంగా జరుగుతున్నాయి. ఆర్టీసీ ద్వారా 3000 బస్సుల కోసం విజ్ఞప్తి చేశాను.. ఆర్టీసీ సూత్రప్రాయంగా అంగీకరించింది. 27వ తేదీ ఆదివారం కావడం విద్యార్థులకు సెలవులు ఉండటం ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగవు అని కేటీఆర్ పేర్కొన్నారు. మా పార్టీ చరిత్రలో ఈ సమావేశం ఒక పెద్ద మీటింగ్ అవుతుంది. బహిరంగ సభ తర్వాత విద్యార్థి , కార్యకర్తల సభ్యత్వ నమోదు చేస్తాం. సభ్యత్వ నమోదు పూర్తిగా డిజిటల్ పద్ధతిలో జరుగుతుంది. సభ్యత్వ నమోదు తర్వాత అధ్యక్ష ఎన్నిక జరుగుతుంది. రాష్ట్ర కమిటీలతో పాటు జిల్లా కమిటీలను ఇతర కమిటీలను వేసుకుంటాం. ఆ తర్వాత జిల్లాల వారీగా కార్యకర్తల శిక్షణ సమావేశాలు ఉంటాయి. ప్రతినెల ఒక్కొక్క కార్యక్రమాన్ని నిర్వహించేలా 12 నెలలపాటు- కొనసాగేలా ప్రణాళికను సిద్ధం చేస్తున్నాం. ప్రభుత్వం గతంలో మా పార్టీ సమావేశాలకు అనుమతులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టింది. ఈ బహిరంగ సభకు కూడా అనుమతులు ఇవ్వకుంటే కోర్టును ఆశ్రయించి అనుమతి పొందుతాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.రాష్ట్రంలో నెగెటివ్ పాలసీలు, నెగెటివ్ పాలిటిక్స్ నడుస్తున్నాయి. మాజీ సర్పంచ్ నుంచి మాజీ సీఎం వరకు కేసులెలా పెట్టాలని చూస్తున్నారు. ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంలో మేం లేము. హెచ్‌సీయూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. కేసుల ఉపసంహరణ సరిపోదు.. జంతువధ కారకులపై కేసులు పెట్టాలి. సోషల్ మీడియాలో మాపై ఎదురుదాడి చేయిస్తున్నారు. భారీగా ఖర్చు చేసి టూల్ కిట్ సాయంతో ఎదురుదాడికి పాల్పడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు అసాధ్యమనే కాంగ్రెస్ దీక్షకు రాహుల్ గాంధీ వెళ్లలేదు అని కేటీఆర్ గుర్తు చేశారు. రెండు జాతీయ పార్టీల జుట్టు ఢిల్లీ చేతుల్లోనే ఉంటుంది. ఒకరు చెప్పులు మోస్తే.. ఇంకొకరు బ్యాగులను మోస్తున్నారు. 16, 17 నెలలైనా మంత్రివర్గాన్ని విస్తరించుకునే పరిస్థితి లేదు. ఇన్నిసార్లు ఢిల్లీ వెళ్లినా ఒక్క రూపాయి కూడా రాలేదు. మీనాక్షి నటరాజన్ సచివాలయంలో సమీక్షలు చేస్తున్నారు. రేవంత్ విఫల సీఎం కాబట్టే కాంగ్రెస్ హైకమాండ్ జోక్యం చేసుకుంటుంది. నాకు దక్కనిది ఎవరికీ దక్కకూడదని రేవంత్ ఆలోచిస్తున్నారు. కంచ గచ్చిబౌలి భూముల వెనుక వేల కోట్ల బాగోతం ఉంది. కంచ గచ్చిబౌలి భూముల వెనుక బీజేపీ ఎంపీ కూడా ఉన్నారు. వేల కోట్ల రూపాయాల బాగోతం 2,3 రోజుల్లో చెబుతా. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ బీజేపీ ఉమ్మడి ముఖ్యమంత్రి. దేశంలోని పవర్ ఫుల్ సీఎంల్లో రేవంత్ నంబర్ వన్‌గా ఉండాలని కేటీఆర్ అన్నారు. గోదావరి, కృష్ణా జలాల్లో విచ్చలవిడి జలదోపిడీ జరుగుతోంది. భూకంపం, భారీ వరద వచ్చినా మేడిగడ్డ చెక్కు చెదరలేదు. కేసీఆర్‌పై కోపంతో నీళ్లు వదిలేశారు.. పంటలు ఎండుతున్నాయి. ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా పెట్టు-కున్నారు. ఆదిత్యనాథ్ దాస్ గతంలో ఏపీ తరపున వాదించారు. ఆదిత్యనాథ్ దాస్ నియామకం ఏపీ ప్రయోజనాల కోసమా..? ఏపీ, చంద్రబాబు కోసమే ఆదిత్యనాథ్‌ను నియమించారా..? కృష్ణాలో అన్ని జలాశయాలు నిండాయి. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే పంటలు ఎండుతున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతి కోసం మార్చ్ 25 న పోలీసులకు రిక్వెస్ట్ చేశాము.. తొందరగా అనుమతి ఇవ్వండని నిన్న నేను డీజీపీ తో కూడా మాట్లాడాను.. 3000 బస్సుల కోసం సజ్జనార్ ను అడిగామని తెలిపారు. మా పార్టీ చరిత్రలో ఇది మరో పెద్ద మీటింగ్ అవుతుంది.. రాబోయే సంవత్సరం పాటు- ప్రోగ్రాంలు చేస్తున్నాం.. కమిటీ-లు వేయడం, మెంబెర్ షిప్ లాంటివి వెంటనే మొదలు పెడతాం.. అధ్యక్ష ఎన్నిక పెండింగ్ లో ఉంది.. అందుకోసం గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర కమిటీలు వేస్తున్నాం.. జిల్లా పార్టీ కార్యాలయాల్లో 6 నెలల పాటు- ప్రోగ్రాంలు చేస్తాం.. జూన్, జులై లో స్థానిక సంస్థల ఎన్నికలు పెడతారు అనుకుంటున్నాము.. మేము రెడీగా ఉన్నాం.. కేంద్రం పెట్రోలియం చార్జీలు పెంచిన దానిపై కొట్లాడతాం.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కేసుల్లో ఇరికించడం గురించే రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నాడు.. లగచర్ల ఘటనలో కూడా రైతుల దగ్గర నుంచే నిరసన మొదలైంది.. భూముల విషయంలో కూడా విద్యార్థులే ఉద్యమం చేశారు.. విద్యార్థులపై కేసులు ఎత్తివేస్తున్నామని భట్టి విక్రమార్క చెప్పారు.. అది మేము స్వాగతిస్తున్నాం..ఎఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్ అన్నట్లేనా.. 100 ఎకరాలు చదును చేయడం వల్ల.. అక్కడ దిక్కు లేక రోడ్ల మీదకు జంతువులు వస్తున్నాయని వెల్లడించారు. 16 నెలలుగా మేము ప్రధాన ప్రతిపక్షంగా మా పని మేము చేస్తున్నాం.. అని అన్నారు.

# దేవుని ఉగ్రతకు కారకులు కాకండి

మొదటి పేజీ తరువాయి

విశ్వాసం మాత్రం ఒక్కటేనన్నారు. కొంతమంది దైవం పట్ల విశ్వాసాన్ని ప్రదర్శిస్తుంటే మరి కొంతమంది దైవాన్ని నమ్ముకుంటూనే సమాజ నాశనాన్ని కోరుకుంటూ ప్రజల ప్రాణాలను తీసుకుంటూ బలాబలాలను ప్రదర్శిస్తూ సామాన్యులను అంతం చేయడంతో పాటు బలహీనులను హతమార్చడం లాంటివి నిరంతరంగా కొనసాగిస్తున్నరన్నారు. మనం నమ్మిన సిద్ధాంతం గొప్పదైనప్పుడు దుర్భాషలాడాల్సిన పరిస్థితి ఏందన్నారు. ఎవరో నలుగురు, ఐదుగురు రోడ్డు పక్కన చిల్లర డబ్బుల కోసం చేత్తనేరుకునేటోళ్ళు చిల్లర వెధవల్ల నటిస్తూ హీనంగా ప్రవర్తిస్తుండడం సమాజం పక్కాగా గమనిస్తుందన్నారు. అలాంటి వాళ్ల పేర్లను ప్రస్తావించాలంటేనే హీనంగా అనిపిస్తుంది అన్నారు. అందరం బాగుండాలి అందులో మనం ఉండాలి సమాజం అభివృద్ధి చెందాలి సమాజాన్ని కాపాడుకోవాలి అనే భావన విశ్వాసం కలిగిన ప్రతి మనిషిలో ఉండడం సహజమన్నారు. అలాంటి వాటిని నడి మధ్యలోనే సంపుకొని ఆచారాల కోసం అనునిత్యం పాటుపడుతుండడం సిగ్గుకరంగా ఉందన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాలను చంపడానికి గల కారణాలు ఏమిటో ఇప్పటికీ అర్థం కావడం లేదన్నారు. కోట్ల మంది మనోభావాలను దెబ్బతీసే విధంగా క్రూరంగా చంపిన కిల్లర్లను వెనుకేసుకొస్తున్నది ఎవరు ....కాపాడుతున్నది ఎవరు అంటూ క్రైస్తవ సమాజం ప్రశ్నిస్తుందన్నారు. ఇంకా నటిస్తాం ....ఇంకా నమ్మిస్తాం... ఇంకా అణచివేస్తాం.... అంటే సమాజం సహిస్తోందేమో గాని బాహ్య ప్రపంచం వదిలిపెట్టదన్నారు. పాస్టర్ ను చంపడానికి ముందు పాయిజన్ ఇంజక్షన్ ఇచ్చింది ఎవరంటూ సమాజానికి తెలియజేయండన్నారు. బలంగా కొట్టి చంపుతూ ప్రాణం పోతున్న చివరి దశలో గొంతు నొక్కి మందు తన నోట్లో పోసిన కిల్లర్లు కిరాతకంగా కొట్టి చంపడం విచారణ అధికారులకు ప్రభుత్వానికి తెలియదని గుండెల మీద చేయి వేసుకొని ప్రమాణం చేసి చెప్పాలన్నారు. అంత కిరాతకంగా హతమార్చిన కిల్లర్స్ పిరికిపందల్లా దాచుకుంటుండమే కాకుండా దేశ స్థాయి రాజకీయ పైరవీలను చేసుకుంటుండడం గమనిస్తూ ఉంటే ఒక పాస్టర్ ప్రవీణ్ పగడాల లాంటి మేధావి శక్తి భారతదేశ ప్రభుత్వాలను సైతం వణికిస్తుందని తన చావు ద్వారా నిరూపితమవుతుందన్నారు. పాస్టర్ హత్యను విచారించాలంటేనే అధికార యంత్రాంగం గజగజ వనికిపోతుందన్నారు. కోట్ల మంది ప్రజలు కులాలకు అతీతంగా... మతాలకతీతంగా...జాతులకు అతీతంగా... పాస్టర్ను కిరాతకంగా హతమార్చినట్లుగా నిర్ధారణకు వచ్చారన్నారు. ప్రభుత్వాలు ఎన్ని డొంకతిరుగుడు ఆధారాలను సిద్ధపరచిన ప్రజల గుండెల్లో హత్య చేశారని బలమైన విశ్వాసాన్ని తొలగించలేరన్నారు. పాస్టర్ హత్య కోసం రిక్కీ నిర్వహించిన ప్రాంతాలను ప్రజలకు తెలియజేయండి అంటూ విచారణ అధికారులను కోరారు. ఎంత కిరాతకంగా చంపారో అంత పిరికిపందల్లా దాక్కోవలసిన అవసరమేందన్నారు. పోలీస్ అధికారులరా హత్య ఆధారాలు ఇంకా దొరకట్లేదాంటూ సూటిగా అడిగారు. పాస్టర్ హత్యను అంత సునాయాసంగా తీసుకొని విచారణ తారుమారు చేసి ఆధారాలను పక్కదారి పట్టించి ప్రభుత్వ మెప్పుకోసం ప్రయత్నాలు చేసినట్లయితే ప్రత్యామ్నాయ మార్గాలకు మీరే కారకులు అవుతారన్న సంగతిని మర్చిపోవద్దన్నారు. కేసు విచారణ ఆలస్యం చేసిన కొద్దీ క్రైస్తవ సమాజం మరిచిపోతుంది అనుకోవడం పొరపాటేనన్నారు. ప్రభుత్వ నాయకులు హంతకులను శిక్షిస్తామంటూ బహిరంగంగా ప్రస్తావిస్తున్నప్పుడు అధికారులు హంతకుల వివరాలను ఎందుకు గోప్యంగా ఉంచుతున్నారన్నారు. కిరాతకంగా చంపి కారు డిక్కీలో శవాన్ని పెట్టుకొని ప్రయాణం కొనసాగిస్తూ కిల్లర్ కిరాయిలు రోడ్లమీద చేసిన తాగుబోతులాంటి ఆకృత్యాలు అంతా... ఇంత... కావన్నారు. ఇప్పటికే కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు , స్నేహితులు,యావత్ ప్రపంచ క్రైస్తవ సమాజం హత్య చేసిన వాళ్ళ ఆనవాళ్లను తెలియజేస్తారేమోనని ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారన్నారు. అయినప్పటికిని దినదినం ఆలస్యం చేయుచు హత్య ఆనవాళ్లను నామరూపం లేకుండా చేసే ప్రయత్నంలో విచారణ అధికారులు నిమగ్నమవుతున్నారే తప్ప పదుల సంఖ్యలో ఊహకందని హత్య ఆనవాళ్లు కండ్ల ముందు కనిపిస్తున్నప్పటికీ సంఘటన పరిస్థితులను తప్పుదోవ పట్టించే ప్రయత్నమే జరుగుతుందన్నారు. ఒకే ఒక్క పోలీస్ ఉన్నతాధికారి ఐజి అశోక్ కుమార్ పాస్టర్ హత్య కేసు విచారణ పట్ల నిజాయితీగా విశ్వాసంతో విచారణ కొనసాగిస్తుండేసరికి ప్రభుత్వ స్థాయి నాయకులే కాకుండా కేంద్రస్థాయి నాయకులు రంగంలోకి దిగి పెద్ద పెద్ద పైరవీలు చేస్తుండడం అట్టి పోలీస్ ఉన్నతాధికారి బలమైన విశ్వాసానికి సాంకేతమన్నారు. హత్య చేయబడినప్పుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల జీవిత చరిత్ర అంతకులకు తెలవలేకపోవడం ఒకేత్తైతే ఎవరైతే సుఫారీ మాట్లాడిన పెద్దమనిషి ఉన్నారో అతని కనుదండల్లోనే కిరాతకంగా చంపబడినారన్నారు. అంతకులకు చంపడం మినహా కనికరం ఎక్కడ ఉంటుందని అన్నారు. ఇకనైనా నిజాయితీగా ఆత్మగౌరవంతో హత్య జరిగిన విధానాన్ని పసిగట్టి చేదించి ధ్రువీకరించి సమాజానికి వెల్లడించాలని కోరినారు.

# పులివెందుల టీడీపీలో నేతల మధ్య వర్గపోరు

**మంత్రి సవిత ముందే బాహాబీకి దిగిన నేతలు**

**కడప,ఏప్రిల్8(జై భీమ్ న్యూస్):**

పులివెందుల టిడిపిలో విభేదాలు భగ్గుమన్నాయి. మంత్రి సవిత ముందే నేతలు బాహాబాహీకి దిగారు. జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ నేపథ్యంలో పులివెందుల టీడీపీలో విభేదాలు భగ్గు మన్నాయి. పార్టీ ఇన్చార్జ్ బీటెక్ రవి, టీడీపీ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డిల మధ్య చాలాకాలంగా ఆధిపత్య పోరు నడుస్తోంది. ఈ క్రమంలో మంగవారం జరిగిన టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో ఇరువర్గాలకు చెందినవారు బాహా బాహీకి దిగారు. మంత్రి సవిత సమీక్షలో బీటెక్ రవి, రాంగోపాల్ రెడ్డి వర్గీయులు వివాదానికి దిగారు. వేదికపై కూర్చునేందుకు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి వెళ్లారు. దీంతో ఆయన వేదికపై ఉండ కూడదని బీటెక్ రవి వర్గీయులు గొడవకు దిగారు. రాంగోపాల్ రెడ్డి కిందికి దిగిపోవాలని నినాదాలు చేశారు. నియోజకవర్గంపై తామే ఆధిపత్యం చెలాయిం చాలని ఇరువర్గాల వారు గొడవకు దిగారు. ఈ క్రమంలో పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలకు సర్ది చెప్పడంతో సర్వసభ్య సమావేశం యధావిధిగా కొనసాగింది. కాగా రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీని క్షేత్రస్థాయిలో సంస్థాగతంగా నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన చేస్తున్నారు. అందుకే ప్రభుత్వ పాలన, పార్టీ కార్యక్రమాలు రెండింటికి సమాన ప్రాధాన్యత ఇవ్వాలని పార్టీ నేతలకు సూచించారు. అయితే పులివెందుల టీడీపీలో నేతల మధ్య వర్గపోరు తారాస్థాయికి చేరుకుంది. టీ-డీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, టీ-డీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి వర్గాల మధ్య గత కొద్ది నెలలుగా ఆధిపత్య పోరు జరుగుతోంది. ఇసుక -టె-ండర్లు, రేషన్ డీలర్ల పోస్టుల విషయంలో విభేదాలు బయట పడ్డాయి. ఇసుక -టె-ండర్ల తమ వారికే దక్కాలని, మరెవ్వరికీ ఇసుక టెండర్లు రావొద్దని రవి వర్గీయులు కలక్టరేట్‌లో హడావుడి చేశారు. అది మరకముందే, రేషన్ డీలర్ల పోస్టులు తమ వర్గీయులకే దక్కాలని, మరెవ్వరినీ పరీక్షకు అనుమతించొద్దని రవి వర్గం రాద్ధాంతం చేసింది. దీంతో రాంగోపాల్ రెడ్డి, రవి వర్గాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. ఇలాగైతే పార్టీని సంస్థాగతంగా నిర్మించడం సాధ్యం కాదని టీ-డీపీ కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నేతల మధ్య సఖ్యత లేకపోతే పార్టీ బలోపేతం ఎలా అవుతుందని పలువురు కార్యకర్తలు అంటు-న్నారు. దీనిపై సీఎం చంద్రబాబు జోక్యం చేసుకోవాలని, పులివెందులలో టీ-డీపీలో నెలకొన్న వర్గ, ఆధిపత్య పోరును చక్కదిద్దాలని అనుకుంటున్నారు.

# సంపాదకీయం

## అలుపెరుగని కమ్యూనిస్టు యోధుడు

నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి, ఏళ్ళతరబడి ఉద్యమాల్లో, అజ్ఞాత వాసంలో గడిపిన అలుపెరుగని కమ్యునిస్టు నిస్వార్థ పోరాట యోధుడు చండ్ర రాజేశ్వరరావు. కమ్యూనిస్టు పార్టీకి ఆరున్నర దశాబ్దాల పాటు వివిధ హోదాల్లో సేవలందించిన నిబద్దత కలిగిన మహా నేత రాజేశ్వరరావు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)కి 28 సంవత్సరాల సుదీర్ఘ కాలం నేతృత్వం వహించిన రాజేశ్వరరావు జీవితం సైద్ధాంతిక నిబద్ధతకు, నిజాయితీకీ నిలువుటద్దం. చండ్ర రాజేశ్వరరావు భారత కమ్యూనిస్టు పార్టీ తొలితరం అగ్రనాయకుల్లో ఒకరు. పేరుకు తగినట్టుగానే ప్రత్యర్థులపై చండ్ర ప్రచండత్వం ప్రదర్శించేవారు. తెలంగాణ సాయుధ పోరాటయోధులతో మమేకమైన కమ్యూనిస్టు ఆయన. ఎంతటి వారితోనైనా తన అభిప్రాయాలను నిక్కచ్చిగా వెల్లడించేవారు. నెహ్రూ, ఇందిరాగాంధీలు తీసుకున్న నిర్ణయాల్లో ప్రజోపయోకరాలను సమర్థించినా, నిరంకుశ చర్యలను వ్యతిరేకించిన నిష్పక్షపాతి ఆయన. పీడిత, తాడిత జనోద్ధరణ కోసం ఎంతో ఉజ్వలమైన భవిష్యత్‌ను వదులుకుని కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించిన ఆయన పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు. పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య, తరిమెల నాగిరెడ్డి, నీలం రాజశేఖరరెడ్డి, తదితర పార్టీ అగ్రనాయకులతో కలిసి,దశాబ్దాల పాటు రాష్ట్రంలోనే కాక, దేశంలోని పలు ప్రాంతాల్లో కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయడానికి అహర్నిశలు కృషి చేశారు. కృష్ణా జిల్లా చల్లపల్లి మండలంలోని మంగళాపురం గ్రామంలో 1914 జూన్ ఆరవ తేదీన పెద్ద భూస్వాముల కుటుంబంలో జన్మించిన రాజేశ్వరరావు కమ్యూనిస్టు పార్టీలో చేరిన తరువాత ఆ భూస్వాములకు వ్యతిరేకంగా, భూమి లేని నిరుపేదల తరఫున దశాబ్దాలపాటు పోరాటం జరిపారు. రాజేశ్వరరావు ప్రాథమిక విద్యాభ్యాసం మంగళాపురంలో, సెకండరీ విద్య చల్లపల్లిలోనూ సాగింది. బందరు హిందూ స్కూలులో ఎస్సెస్సెల్సీ పూర్తిచేశారు. విద్యార్థి దశలోనే రాజేశ్వరరావు క్రీడాకారునిగా, పేదల పాలిట ఆత్మీయునిగా పేరొందారు. మహాత్మా గాంధీ పిలుపుపై సాగిన ఉప్పు సత్యాగ్రహంలో వలంటీర్‌గా పని చేశారు. యుక్తవయసులోనే విప్లవ భావాల పట్ల ఆకర్షితులయ్యారు. మహాత్మాగాంధీ ఉద్యమాల్లో పనిచేస్తున్నా, విప్లవ కిశోరాలైన భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్ వంటివారి పట్ల ఆరాధనా భావాన్ని పెంచుకున్నారు. బెనారస్ హిందూ యూనివర్శిటీలో చదువుకుంటున్న రోజుల్లోనే ఆయన హిందూ, ముస్లిం ఐక్యత కోసం ఎంతోకృషి చేశారు. కమ్యూనిస్టు నాయకులను ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం మీరట్ కుట్ర కేసులో ఇరికించి జైళ్ళలో పెట్టినప్పుడు వారు విడుదల చేసిన ప్రకటన రాజేశ్వరావును ఉత్తేజపర్చింది. వామపక్ష భావాలున్న విద్యార్థులందరినీ ఐక్యపర్చి సాటి విద్యార్థులతో కలిసి ఒక స్టడీ సర్కిల్‌ని ఏర్పాటు చేశారు. తరువాత అది 'యంగ్ కమ్యూనిస్టు లీగ్'గా అవతరించింది. బెనారస్ హిందూ యూనివర్శిటీలో చదువుకునే రోజుల్లోనే మతవాద, మితవాద వర్గాలను ధైర్యంగా ఎదుర్కొన్న ధీశాలి రాజేశ్వరరావు. తరచుగా ఘర్షణలకు దిగడం, కమ్యూనిస్టు వర్గానికి నాయకత్వం వహించడంతో బిఎస్సీ పూర్తి కాకముందే ఆయన యూనివర్శిటీ నుంచి టీసీ తీసుకుని బయటికి వచ్చారు. బెనారస్‌లో ఉండగానే ఆయన లక్నోలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలకు హాజరయ్యారు. జవహర్‌లాల్ నెహ్రూ సోవియట్ రష్యా సందర్శించి వచ్చిన తరువాత సోషలిజం, స్వాతంత్ర్య పోరాటంలో కార్మిక, కర్షక పాత్ర, వర్గ సంఘాలు, వర్గ పోరాటాల పేరిట రాసిన వ్యాసాలు రాజేశ్వరరావును విశేషంగా ఆకర్షించాయి.అదే సందర్భంలో ఆయన మహాత్మా గాంధీని కలిసిన విద్యార్థి బృందంలో ఉన్నారు. తరువాత ఆయన విశాఖలో మెడిసిన్‌లో చేరినా, ఆయన కమ్యూనిస్టు భావాల ప్రచారానికి నిడమర్తి ఉమారాజేశ్వరరావు ప్రభృతులతో కలిసి స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేశారు. కమ్యూనిస్టు భావజాలాన్ని విస్తృతంగా ప్రచారం చేశారు. ఉద్యమంలో చురుకుగా పాల్గొనడం వల్ల ఆయన చదువు బెనారస్‌లోనూ, విశాఖలోనూ సవ్యంగా సాగలేదు. తండ్రి అభిమతానికి వ్యతిరేకంగా ఆయన సావిత్రమ్మతో వివాహాన్ని అతి నిరాడంబరంగా దండల మార్పుతో చేసుకున్నారు. వారి వివాహానికి ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు మద్దూరి అన్నపూర్ణయ్య పెళ్ళిపెద్దగా వ్యవహించారు. సావిత్రమ్మ కూడా భర్త మార్గంలోనే కమ్యూనిస్టు ఉద్యమం ప్రచారం కోసం జీవితాంతం కృషిచేశారు. వివాహానికి గుర్తుగా మెడలో వేసుకున్న గొలుసు రాయిని తీయించి ఎర్ర నక్షత్రాన్ని వేసుకోవడం ఆమె నిబద్ధతకు నిదర్శనం. పార్టీ నిర్ణయం మేరకు పూర్తి కాల కార్యకర్తగా పనిచేయడం కోసం ఆమె శాంతినికేతన్‌లో చదువు కోవాలనే ఆకాంక్షను బలవంతంగా అణగ దొక్కుకున్నారు. కృష్ణా జిల్లాలో కమ్యూనిస్టుపార్టీ విస్తరణకు రాజేశ్వరరావు దంపతులు విశేషంగా కృషిచేశారు. కార్మిక, కర్షక సంఘాలను ఏర్పాటు చేసి, మంగళాపురం కూలీల పోరాటానికి, చల్లపల్లి జమిందారు అక్రమాలపై ఉద్యమానికి నేతృత్వం వహించారు. కృష్ణాజిల్లా తిరువూరు తాలూకాలో నైజాం సరిహద్దున ఉన్న తునికిపాడుకు వచ్చిన రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి ప్రభృతులు నైజాంలో పరిస్థితి గురించి వివరించారు. ఆ క్రమంలోనే రాజేశ్వరరావుకు.. ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి, రామచంద్రారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, చిర్రావూరి లక్ష్మీనరసయ్య ప్రభృతులు కూడా రావడంతో వారందరితో రాజేశ్వరరావుకు పరిచయాలు ఏర్పడ్డాయి. క్రమంగా తెలంగాణాలో అనేకసార్లు పర్యటించి తెలంగాణలో పార్టీ నిర్మాణానికీ, భువనగిరి ఆంధ్ర మహాసభ నిర్వహణకు తోడ్పడ్డారు. తెలంగాణా కమ్యూనిస్టు ఉద్యమ అగ్రనాయకులను సమన్వయ పర్చడంలో,సాయుధ పోరాటంలో కీలకపాత్ర వహించారు.భారత విప్లవోద్యమం గురించి స్టాలిన్‌తో చర్చించేందుకు అజయ్ ఘోష్, ఎస్ఏ డాంగే, బసవ పున్నయ్యలతో పాటు రాజేశ్వరరావు మాస్కో వెళ్ళారు. రాజేశ్వరరావు ఎంత పెద్ద నాయకుడైనా ఏమాత్రం అభిజాత్యాన్ని ప్రదర్శించకుండా, నిరంతరం ఏదో తెలుసు కోవాలనే తపనతో ఉండేవారు. పుచ్చలపల్లి సుందరయ్య పట్ల ఎంతో గౌరవం ఉన్నా, అవిభక్త కమ్యూనిస్టు పార్టీ చీలినప్పుడు ఆయన భారత కమ్యూనిస్టు పార్టీకి నేతృత్వం వహించారు. రాజేశ్వరరావు సిద్ధాంతాలతో ఏనాడూ రాజీ పడలేదు. ఇందిర ప్రభుత్వం తీసుకున్న ప్రగతి శీల చర్యలకు మద్దతు ఇస్తూనే, ఆమె నిరంకుశ పోకడలను తీవ్రంగా వ్యతిరేకించే వారు. 1970వ దశకంలో దేశవ్యాప్తంగా కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో సాగిన భూఆక్రమణ ఉద్యమం పార్టీ ప్రతిష్ఠను పెంచి, అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ ఉద్యమం విజయవంతం కావడంలో రాజేశ్వరరావు పాత్ర గణనీయం. ఆయన పిత్రార్జిత ఆస్తిలో తన వాటాను పూర్తిగా పార్టీకోసం వెచ్చించారు. పార్టీకి ఆయన విరాళంగా ఇచ్చిన లక్షలాది రూపాయిలతో ఆరోజుల్లో వందలాది ఎకరాలను కొనగలిగి ఉండేవారనేది వాస్తవం. ఆయన ఢిల్లీ వెళ్ళినా,ఎక్కడికి వెళ్ళినా పార్టీ కార్యాలయాల్లోనే బస చేయడం, తన బట్టలను తానే ఉతు క్కోవడం నిరాడంబర జీవితం తానికి ప్రబల నిదర్శనాలు. అక్టోబర్ విప్లవం 60వ వార్షికోత్సవాల సందర్భంగా భటిండాలో జరిగిన పార్టీ మహాసభలో ఆమోదించిన తీర్మానం చరిత్రాత్మకమైనది. రాజేశ్వరరావు సోవియట్ యూనియన్‌లో గోర్బాచెవ్ ప్రవేశపెట్టిన సహకార వ్యవసాయం, కాంట్రాక్ట్ సేద్య విధానాలను రాజేశ్వరరావు సమర్థించారు. సోవియట్ యూనియన్ కుప్పకూలిన తరువాత సంభవించిన పరిణామాల పట్ల ఆయన చివరి రోజుల్లో ఎంతో కలత చెందారు. ప్రపంచంలో ఎక్కడ ప్రగతి శీల పోరాటాలు జరిగినా వాటికి ఆయన మద్దతు ప్రకటించేవారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీలు అనేక సమస్యలపై ఒకే అభిప్రాయాన్ని కలిగి ఉన్నప్పటికీ, సిపిఎం వ్యతిరేక ధోరణి వల్ల ఉభయ కమ్యూనిస్టు పార్టీల పునరేకీకరణ ప్రక్రియ ఆలస్యమవుతోందని ఆవేదన చెందేవారు. ఆయన ఎన్నో పురస్కారాలను పొందినా,1994 లో పొందిన సోవియట్ యూనియన్ ఆర్డర్ ఆఫ్ లెనిన్ పురస్కారం అత్యంత ప్రతిష్ఠాకరమైనది. సుదీర్ఘకాలం పార్టీకోసం అహర్నిశలు కృషిచేసిన రాజేశ్వరరావు 80 వ ఏట 1994 ఏప్రిల్ 9వ తేదీన హైదరాబాద్‌లో కన్నుమూశారు.

# ఆదివాసీలపై దమనకాండ

దేశవ్యాప్తంగా కోట్లాది మంద గిరిజనులను ప్రభావితం చేస్తున్న అటవీ హక్కుల చట్టం 2006కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌పై 2025 ఏప్రిల్ -2 న సుప్రీం కోర్టులో మరలా విచారణకు వచ్చింది. పిటిషన్‌దారులు చట్టం రాజ్యాంగ చట్టబద్ధతను ప్రశ్నించారు. భారత దేశంలోని అటవీ ప్రాంతం లో లేదా దాని సమీపంలో అనేక షెడ్యూల్డ్ తెగలతో సహా 25 కోట్ల మంది నివసిస్తున్నారు. వీరిలో 10 కోట్ల పైగా ఆదివాసీ గిరిజనులున్నారు. ప్రాచీన కాలంనుండి దేశంలోని గిరిజన వర్గాలు అడవులతో పెనవేసుకుని జీవిస్తున్నారు. వారి జీవన విధానం, ఉనికి అడవిపై ఆధారపడి ఉంది. అడవిపై గిరిజనుల హక్కులను వలస పాలకుల నుంచి నేటి దేశపాలకుల వరకు నిరాకరిస్తూనే ఉన్నారు. భారతీయ అటవీ చట్టం 1927 , వైల్డ్ లైఫ్ (ప్రొటెక్షన్ ) యాక్ట్ 1972 ఏ ప్రాంతాన్నైనా రక్షిత అడవిగా లేదా గ్రామ అడవిగా ప్రకటించటానికి ప్రభుత్వానికి అధికారం ఇస్తుంది. ఈ అధికారంతో జాతీయ ఉద్యానవనం, వన్యప్రాణుల అభయారణ్యం, టైగర్ రిజర్వు ఫారెస్టు ప్రాంతాలుగా ప్రకటించి గిరిజనులను ఆ ప్రాంతాలనుంచి తొలగించే చర్యలను పాలక ప్రభుత్వాల పూనుకుంటున్నాయి. పై పరిస్థితుల కారణంగా లక్షలాది మంది గిరిజనులు తమ సొంత భూమిలో, ఇళ్లలో ఆక్రమణదారులుగా ముద్రపడి వేధింపులు, బహిష్కరణలు మొదలైన వాటికి గురౌతున్నారు. తరతరాలుగా అడవిపై ఉన్న తమ హక్కును కాలరాస్తున్న వలస పాలకులకు, వారి అడుగుజాడల్లో నడుస్తున్న దేశీయ పాలకులకు వ్యతిరేకం సుదీర్ఘకాలంగా చేసిన పోరాటాలు చేసిన ఫలితమే అటవీ హక్కుల చట్టం. ఈ చట్టాన్ని యుపిఎ ప్రభుత్వం 18-డిసెంబర్, 2006న పార్లమెంట్‌లో ఆమోదం పొందింది. 2007 డిసెంబర్, -31న ఈ చట్టం అమల్లోకి వచ్చింది. ఈ చట్టాన్ని గిరిజన హక్కుల చట్టం, గిరిజన భూమి చట్టం అని కూడ పిలుస్తారు. 1 జనవరి, -2008న ఈ చట్టం విధానపరమైన అంశాలను భర్తీ చేయటానికి గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ రూపొందించిన నోటిఫికేషన్ వెలువడింది. ఈ చట్టం ద్వారా అర్హత కలిగిన గిరిజనులకు 13 హక్కులు కల్పిస్తున్నట్లు చెప్పటం జరిగింది. వీటిల్లో భూమి, అటవీ ఉత్పత్తులు, అడవుల నిర్వహణ మొదలగు అంశాలు ఉన్నాయి. చట్టయోగ్యమైన ప్రతి గిరిజన కుటుంబానికి 10 ఎకరాల అటవీ భూమికి చట్టబద్ధ హక్కులు ఇస్తారు. అటవీ భూమిసాగు చేస్తున్నట్లు గిరిజనులే నిరూపించుకోవాలి.చాలా మంది అమాయక గిరిజనులకు అలా నిరూపించుకునే ఆధారాలు ఉండవు. ఫలితంగా చాలా గిరిజన కుటుంబాలు భూమికి దూరమవుతాయి. చట్టంలో గిరిజనేతరులకు కూడా భూమిని పొందే అవకాశాలు కల్పించారు. ఫలితంగా గిరిజనులకు చెందాల్సిన భూములు గిరిజనేతురుల పరమవుతాయి. అటవీ హక్కు చట్టం అమల్లోకి వచ్చినప్పుడు అటవీ పరిరక్షకులుగా చెప్పుకునేవారు, రిటైర్డ్ అటవీ శాఖ అధికారులు, అటవీ అధికారులు, కొన్ని స్వచ్ఛంద సంస్థలు హైకోర్టు, సుప్రీం కోర్టులో అనేక పిటిషన్లు దాఖలు చేశారు. 2008 మార్చిలో వైల్డ్ లైఫ్ ఫస్ట్, నేచర్ కన్జర్వేషన్ సొసైటీ, టైగర్ రీసెర్స్ అండ్ కన్జర్వేషన్ ట్రస్, ఇతరులు దాఖలు చేసిన పిటిషన్లు కూడా ఉన్నాయి. పిటిషనర్లు చట్టం రాజ్యాంగబద్ధతను సవాల్ చేశారు. 2015 జనవరిలో ఈ కేసులను వైల్డ్ లైఫ్ ఫస్ట్, ఇతరులు వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, ఇతరులు కలిసి విచారణ కోసం సుప్రీం కోర్టుకు బదిలీచేశారు. 2016లో అటవీ హక్కుల చట్టం కింద ఇప్పటివరకు భూ హక్కుల తిరస్కారానికి గురైన కుటుంబాలను, ఆ భూములనుంచి ఖాళీ చేయించటానికి ఎందుకు చర్యలు తీసుకోలేదని చట్ట వ్యతిరేకులు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలుచేశారు. దీనిపై సుప్రీంకోర్టు అన్ని రాష్ట్రాలను ఆదేశిస్తూ 13 ఫిబ్రవరి -2019న మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. భూహక్కుల తిరస్కరణకు గురైనవారిని తొలగించటానికి తీసుకున్నచర్యల గురించి కోర్టుకు తెలియచేయాలని ఆదేశించింది.సుప్రీం కోర్టు ఆదేశం ప్రకారం సాగు చేసుకుంటున్న 17 లక్షల గిరిజన కుటుంబాలు భూముల నుంచి తొలగించబడతారు.సుప్రీం కోర్టు నిర్ణయంపై గిరిజనుల్లో తీవ్రవ్యతిరేకత ఏర్పడింది. దేశవ్యాప్తంగా పెద్దఎత్తున గిరిజనులు ఆందోళనలు చేశారు. మోడీ ప్రభుత్వంపై తమ వ్యతిరేకతను వ్యక్తం చేశా రు. ఫలితంగా గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ స్పందించటంతో సుప్రీం కోర్టు 28- ఫిబ్రవరి 2019న తన తొలగింపు ఉత్తర్వులపై స్టే విధించింది. అటవీ హక్కుల చట్టాన్ని గిరిజనుల పోరాటాన్ని పక్కదారి పట్టించడానికే యుపిఎ ప్రభుత్వం చేసిందే గాని దాన్ని సక్రమంగా అమలు జరపాలన ఉద్దేశం లేకపోగా దాన్ని నీరుకార్చే విధంగా వ్యవహరించింది. మాజీ అటవీ అధికారులు, అటవీ శాఖ, కొన్ని స్వచ్ఛంద సంస్థలు చట్టానికి వ్యతిరేకంగా పిటిషన్లు వేయటం అందులో భాగమే. కేంద్ర ప్రభుత్వ అనుమతి లేకుండా అటవీశాఖ చట్టానికి వ్యతిరేకంగా కోర్టుకు ఎలా వ్యతిరేక పిటిషన్ వేస్తారు. చట్టం వల్ల అడవులు నాశనమై, పర్యావరణం దెబ్బతింటుందని గగ్గోలు పెట్టే స్వచ్ఛంద సంస్థలు, కొందరు వ్యక్తులు అటవీ విధ్వంసానికి, పర్యావరణ కాలుష్యానికి బహుళజాతి సంస్థలు, బడా పారిశ్రామికవేత్తలే కారణమన్న వాస్తవాన్ని మరుగుపరుస్తూ వాటి దోపిడీకి మద్దతు పలుకుతున్నారు. గిరిజనులే అడవులకు రక్షణగా ఉన్న వాస్తవంపై దాడి చేస్తున్నారు.దేశంలోని అడవుల స్థితిపై ఫిబ్రవరి 2019న పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ నివేదిక ప్రకారం 201318 మధ్య 3,015 చ.కి. అటవీ భూమిని మైనింగ్, ఇతర ప్రాజెక్టుల కోసం మళ్లించారని, గిరిజనులు అడవులను నాశనం చేసినట్లు ఎటువంటి ఆధారాలు లేవని పేర్కొంది. ఇటీవల పర్యావరణ పరిరక్షణ చట్టాల్లో సడలింపు దేశవ్యాప్తంగా అడవుల వనరులు దోపిడీకి, భారీ నిర్మాణ ప్రాజెక్టులు పెరగటానికి దారితీసి అటవీ విస్తీర్ణత తగ్గటానికి కారణంగా ఉంది. భారతదేశం కూడా సంతకం చేసిన కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ (సిఒపి పార్టీల సమావేశం), ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ (ఐయుసిఎన్),సిబిడి, గ్లోబల్ బయోడైవర్సిటీ, చట్టంలో ప్రపంచ విధాన చర్చలు, అడవులు, జీవవైవిధ్య నిర్వహణ పాలన రక్షణ కోసం ఆదివాసీ సముదాయాలకు ఉన్న సాంప్రదాయ హక్కులను బలోపేతం చేయాలని పిలుపు ఇచ్చాయి. సమావేశ పిలుపుకు భిన్నంగా గిరిజనుల సాంప్రదాయ హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తున్నది. అటవీ హక్కుల సవరణ చట్టంచేసి అటవీ భూములను బడా పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టే విధానాలను చట్టంలో చేర్చింది. గ్రామసభల నిర్ణయాలను పక్కనపెట్టింది.అటవీ భూముల్లో ఏవైనా మార్పులు జరిగే ముందు గ్రామ సభల లిఖితపూర్వక అనుమతి పొందాలని నిర్ధారిస్తూ 2009 లో సర్క్యులర్ జారీ చేయబడింది. ఈ సర్క్యులర్ భిన్నంగా ప్రధాని మోడీ కార్యాలయం అన్ని సందర్భాల్లోనూ గ్రామ సభల అనుమతి అవసరం లేదని సంబంధిత మంత్రిత్వ శాఖకు సూచించటం ద్వారా చట్టాన్ని నీరుగార్చటానికి పూనుకుంది. పర్యావరణ, గిరిజన మంత్రిత్వ శాఖలు ఈ మార్పులను అంగీకరించాయి.అయితే సుప్రీం కోర్టు దాన్ని వ్యతిరేకించి గ్రామసభల హక్కులను తిరిగి పేర్కొంది. భారతదేశ అటవీ పాలన విధానం, అటవీ సంక్షోభాన్ని మరింత తీవ్రం చేసింది. ఇటీవల సంవత్సరాల్లో అటవీ, పర్యావరణ చట్టాలను నీరుగార్చటం వల్ల పారిశ్రామిక, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల పేరుతో గత 15 సంవత్సరాల్లో 3 లక్షల హెక్టార్లకు పైగా అటవీ భూమిని కేంద్ర ప్రభుత్వాలు మళ్లించాయి. 60 వేల హెక్టార్ల భూమిని మైనింగ్ తవ్వకాలకు పారిశ్రామిక వేత్తల కేటాయించారు. అటవీ హక్కుల చట్టానికి వ్యతిరేకంగా పిటిషన్లు దాఖలు చేసిన వారంతా తరతరాలుగా అడవిపై గిరిజనుల హక్కును వ్యతిరేకిస్తూ, బడా పారిశ్రామికవేత్తల దోపిడీ కి మద్దతుగా నిలబడుతున్నారు. తద్వారా అడవి విధ్వంసకారులతో చేతులు కలుపుతున్నారు.2- ఏప్రిల్, 2025 మరలా అటవీ హక్కుల చట్టం సుప్రీం కోర్టు విచారణకు వచ్చింది. వెనకబడిన అమాయక గిరిజనులకు భూమి పత్రాలు పొందాలన్నది తెలియదు. సాగు చేసుకుంటున్న భూమి తనదే గదా అన్నది మాత్రమే తెలుసు. ఇలాంటి అమాయక గిరిజనులు భూమి హక్కులు నిరూపించుకోలేదనే పేరుతో అడవినుంచి తొలగించటానికి సుప్రీం కోర్టు నిరాకరించటం న్యాయబద్ధగా ఉంటుంది. గ్రామసభల ద్వారా భూమి హక్కుల నిర్ధారించాలని, గిరిజనేతర అటవీ ఆక్రమణదారులను భూములనుండి తొలగించాలని, అడవిపై గిరిజనుల హక్కును గుర్తించాలని యావన్మంది గిరిజనులు ఉద్యమించాలి.



# వలంటీర్లను మోసం చేసిన జగన్ ప్రభుత్వం






**వారికి సంబంధించి అధికారిక ఉత్తర్వులు లేవు**
**జీతభత్యాల విసయంలోనూ స్పష్టత లేదు**
**గంజాయి సాగు చేయొద్దని గిరిజనులకు పవన్ హితవు**

**అరకు,ఏప్రిల్8(జై భీమ్ న్యూస్):**

వాలంటీర్లకు ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా వేతనాలు పెంచడంపై మొదటి క్యాబినెట్ సమావేశంలోనే చర్చించామనిడిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అయితే వాలంటీర్లకు సంబంధించి గత ప్రభుత్వం అధికారికంగా ఎలాంటి జీవోలు ఇవ్వలేదన్నారు. సరైన ఉత్తర్వు పత్రాలను, జీతభత్యాలను లేకుండానే వారిని గత ప్రభుత్వం నియమించింది. గౌరవ వేతనాలు విచిత్రంగా ఎక్కడ నుంచి అందించిందో కూడా తెలియని పరిస్థితి కనిపించింది. నేను ఈ విషయంపై చర్చకు తీసుకురాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ పరిశీలన చేసి వాలంటీర్లకు సంబంధించి ఎలాంటి అధికారిక నియామకాలు జరగలేదని గుర్తించారు. వాలంటీర్ల ఉద్యోగాల పేరుతో గత వైసీపీ ప్రభుత్వం వారిని నిలువునా వంచించిందని ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. వాలంటీర్లను సేవ చేయడానికి తీసుకొని గౌరవ వేతనాల పేరుతో అనధికారిక చెల్లింపులు జరిపినట్లు- తెలుస్తోందన్నారు. పేరుకు ప్రభుత్వ ఉద్యోగాలు అని నమ్మించి, పూర్తిగా వారు ఏ కోవలోకి చెందకుండా పని చేయించుకున్నారని స్పష్టం చేశారు. అసలు జీతాలు ఎక్కడ నుంచి వచ్చాయో వాలంటీర్లు అంతా సంఘ నాయకులను ప్రశ్నించాలని, విచిత్రమైన అకౌంటింగ్ తో యువతను నిలువునా మోసం చేసిన ఘనత గత ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. యువత జీవితాలు బాగుండాలని కలలు కనే వ్యక్తినని, వాలంటీ-ర్లను ఆదుకునే విషయంలో సరైన దారి వెతుకుతామని శ్రీ పవన్ కళ్యాణ్ గారు హామీ ఇచ్చారు. అల్లూరి సీతా రామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం కురుడి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్థులు చెప్పిన సమస్యలు అసాంతం విన్నారు. వాటిని రాసుకున్నారు. అనంతరం సమస్యలపై అధికారులకు తగు సూచనలు చేసి పరిష్కార మార్గాలు వెతకాలని చెప్పారు. ఈ సందర్భంగా కొందరు యువత వాలంటీర్ల సమస్యలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకొచ్చారు. ఇకపోతే తన పర్యటనలో గిరిజనులు గంజాయి సాగు జోలికి వెళ్లొద్దని అన్నారు. గంజాయి కంటే తులసి, మారేడు మొక్కలు నాటడం మంచిది. మేము పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాం. మీకు సమస్యలు ఉంటే వాటిని తీర్చడానికి మేము పని చేస్తాం. తప్పు జరిగినప్పుడు మాట పడటానికి కూడా సిద్ధంగానే ఉన్నాం. నాకు మొదట నుంచి ప్రకృతి అంటే ప్రేమ, అడవి అంటే అభిమానం. నేను గిరిజనుడుగా పుట్టలేదు కానీ నాలో గిరిజన మనస్తత్వం ఉంది. అడవి బిడ్డల ఆక్రందన, వేదన నా మనసుకు ఎప్పుడు తాకుతూనే ఉంటాయి. వారి కష్టం నా కష్టం అనుకుంటాను. అడవి బిడ్డల ప్రేమ, అభిమానం నా మనసుకు ఎప్పుడూ తాకుతూనే ఉంటుంది' అన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ అమిత్ బర్దార్, ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ ఎస్.దొన్ను దొర, జనసేన నాయకులు వంపూరు గంగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదిపై దాడికి నిరసనగా విధుల బహిష్కరణ

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో సయ్యద్ మస్తాబా అలీపై జరిగిన దాడికి నిరసనగా మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా న్యాయవాదులు విదులను బహిష్కరించారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు అనంతరెడ్డి నేతృత్వంలో విడుదల బహిష్కరణ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు కోర్టు ప్రాంగణం నుండి ప్రాంగణం బయట వరకు ర్యాలీగా వెళుతూ నినాదాలు చేశారు. న్యాయవాదుల దాడులపై ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు కోర్టు బయట నుండి పెద్ద ఎత్తున నినాదాలతో తెలంగాణ చౌరస్తాకు చేరుకున్నారు. అక్కడ నిరసన తెలియజేసి పెద్ద ఎత్తున నినాదాలు చేపట్టారు ఈ సందర్భంగా సీనియర్ జూనియర్ మహిళ న్యాయవాదులు అందరూ కార్యక్రమంలో పాల్గొన్నారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు అనంతరెడ్డి మాట్లాడుతూ పాలు దఫాలుగా న్యాయవాదులపై దాడులు జరగడం అత్యంత బాధాకరమైన సంఘటనగా పేర్కొన్నారు. సమస్యల




పరిష్కారం కోసం దాడికి నిరసనగా మంగళవారం ఈ కార్యక్రమం చేపట్టామని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయ వాదులపై దాడులు చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రావు, ఉపాధ్యక్షుడు వెంకటయ్య, కోశాధికారి వెంకట్రావు, సంయుక్త కార్యదర్శి నాగోజి, ఇతర కార్యవర్గ సభ్యులు సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంపులను విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

మే మాసంలో జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సమ్మర్ కోచింగ్ క్యాంపులను విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాల నిర్వహణపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మే 1 నుండి 31వ తేదీ వరకు పలు క్రీడాంశాలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 9 నుండి 25 వరకు నగరంలోని ఔత్సాహిక క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో పాల్గొనే క్రీడాకారుల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతుందని, అందుకు తగిన విధంగా అన్ని విభాగాలకు చెందిన జిల్లా అధికారులు తగు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రత్యేకించి విద్యాశాఖ, మున్సిపల్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు జిల్లా క్రీడా శాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ క్యాంపులో పాల్గొనే క్రీడాకారులకు దాతల సహకారంతో పాలు, గుడ్లులాంటి అల్పాహారం అందించాలని సూచించారు. క్రీడాకారుల స్పందనకు అనుగుణంగా నగరంలోనే వివిధ ప్రాంతాల్లో క్యాంపులు నిర్వహించనున్నట్లు చెప్పారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో ప్రతిభకు మెరుగులు దిద్దుకుని రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించే విధంగా తీర్చిదిద్దాలన్నారు. 22 క్రీడాంశాలలో శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలపారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో ఎక్కువ మంది విద్యార్థులు, యువత



పాల్గొనేలా కృషి చేయాలని ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలు క్రీడా సంఘాల బాధ్యులను కోరారు. హనుమకొండ జిల్లాలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను విద్యార్థులు యువత సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు ఏర్పాటు చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి అజీజ్ ఖాన్ కోరారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో క్రీడాకారులను పాల్గొనేలా చేయడంలో వ్యాయామ శిక్షకుల పాత్ర కీలకమన్నారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో పాల్గొన్న అనేక మంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలలో బంగారు, తదితర పతకాలను సాధించారని పేర్కొన్నారు. జెఎన్ఎస్ అభివృద్ధికి కలెక్టర్ ఎంతో కృషి చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను నిర్వహిస్తుందని, స్వయంగా క్రీడాకారుడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. క్రీడాకారుల్లో దాగిన ప్రతిభను వెలికి తీసేందుకు వేసవి క్రీడా శిక్షణా శిబిరాలు దోహదపడతాయని అన్నారు. జిల్లాలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాల నిర్వహించేలా ప్రణాళిక చేసినందుకు జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలియజేశారు. జిల్లా క్రీడలు యువజన శాఖ అధికారి గుగులోతు అశోక్ కుమార్ మాట్లాడుతూ 30 రోజుల పాటు నిర్వహించే ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో నాలుగో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులు పాల్గొంటారని పేర్కొన్నారు. అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, హ్యాండ్ బాల్, బ్యాడ్మింటన్, వాలీబాల్, బాస్కెట్ బాల్, రెజ్లింగ్, కబడ్డీ, క్రికెట్, లాన్ టెన్నీస్, సాఫ్ట్ బాల్, హాకీ, ఖోఖో, బాల్ బ్యాడ్మింటన్, తదితర క్రీడాంశాలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 25వ తేదీలోగా హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలోని కార్యాలయంలో క్రీడాంశాలలో పాల్గొనదలచిన క్రీడాకారులు, విద్యార్థులు తమ దరఖాస్తులను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, డీఈఓ వాసంతి, సీఎంహెచ్వో డాక్టర్ రాజారెడ్డి, తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్, రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు శ్యామల పవన్ కుమార్, మహమ్మద్ కరీం, వివిధ క్రీడా సంఘాల బాధ్యులు పింగిలి రమేష్ రెడ్డి, తోట శ్యాం ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి సహా వివిధ క్రీడా సంఘాల బాధ్యులు, ఎస్జీఎఫ్ సెక్రటరీ దస్రు నాయక్ , పిఈటి అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కెఎంసిఆర్ఎంఓ పేద ప్రజల ప్రాణం పోతే నాకేంటి అంటున్న వైనం

**బి.ఎస్.పి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్ కుమార్**


**వరంగల్, జై భీమ్ న్యూస్**

వరంగల్ కేఎంసి ఆస్పత్రి లో ఆపరేషన్ థియేటర్ లో ఉండే ఆటో గ్లవింగ్ స్టెర్లెషణ్ మిషన్ నెల రోజుల నుండి పనిచేయడం లేదు కేఎంసిలో ఉండే బీన్స్ ఇన్స్టుమెంట్స్ కే ఏం సి నుండి 108 లో ఎంజీఎం హాస్పిటల్ కు తీసుకువచ్చి అందులో ఆపరేషన్ థియేటర్లో స్టెర్లెషణ్ చేసి మళ్లీ కె ఎం సి హాస్పిటల్ కు 108 లో తీసుకెళ్తున్నారు 108 వాహనం లో రోగుల మధ్యలో పెట్టి బీన్స్ ఇన్స్టుమెంట్స్ తీసుకువెళ్తున్నారు అంటూ గతంలో పత్రికలో వచ్చిన కూడా ఇలాంటివి ఎన్ని వచ్చిన ఏం కాదు అంటూ పంతం వీడని కేఎంసీ ఆర్ఎంవో మళ్లీ 108 వాహనం లోనే పేషెంట్ మధ్యన ఆపరేషన్ థియేటర్ బిల్స్ ఇన్స్టుమెంట్స్ మంగళవారం తీసుకెళ్తుండగా ఫోటో ఆధారంగా ఆర్ఎంఓ కు ఫోన్ చేసి కే ఎం సిలో ఉండే బిల్స్ ఇన్స్టుమెంట్స్ ఎంజీఎం ఆసుపత్రికి తీసుకువెళ్లే రూల్ ఉందా అంటూ ప్రశ్నించిన సమాధానం ఇవ్వని ఆర్ ఎం ఓ ఇదంతా ఎంజీఎం సూపర్డెంట్ తెలిసి కూడా ఎందుకు చర్య తీసుకుపోవడం విడ్డూరం కెఎంసి బీన్స్ ఇన్స్టుమెంట్స్ ఎంజీఎం ఆసుపత్రిలో ఆటో గ్లవింగ్ చేసి 108 వాహనం పేషంటు మధ్యలో పెట్టి ఎందుకు తీసుకెళ్లారని ప్రశ్నించగా నాకు సంబంధం లేదు అంటూ మాట దాటవేస్తూ నాకు ఏం తెలియదు అంతా డిప్యూటీ సూపర్డెంట్ ఇన్చార్జి అంటూ జవాబు ఇచ్చారు పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే అధికారులపై వెంటనే వరంగల్ జిల్లా కలెక్టర్ విచారించి అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని బీఎస్పీ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాము.









# సజ్జనార్‌కి రూ.8 కోట్లు చెల్లించిన బీఆర్ఎస్ పార్టీ



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకల పై పార్టీ హై కమాండ్ దృష్టి సారించింది. ఈ క్రమంలో జనసమీకరణ దృష్టి సారించిన పార్టీ తాజాగా సభ తమకు 3 వేల బస్సులు అద్దెకు కావాలని ఆర్టీసీని కోరింది. ఈ మేరకు ఇవాళ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ను బీఆర్ఎస్ పార్టీ అద్దె కోసం అవసరమైన రూ.8కోట్ల చెక్కును సజ్జనార్ కి అందజేశారు. ఈ మేరకు ఇవాళ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ను బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ రావుల చంద్రశేఖర్రెడ్డి, బీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, తుంగబాలు, కురువ విజయ్ కుమార్ కలిసి శ్రీ విజ్ఞప్తి చేశారు. అ కోసం అవసరమైన రూ. 8 కోట్ల చెక్కును సజ్జనార్కు అందజేశారు. అయితే బీఆర్ఎస్ అధికారంలో ఉండగా తమ మీటింగ్ లకు ఆర్టీసీ బస్సులను తాము అద్దెకు కోరినా ఇవ్వలేదని.. గతంలో కాంగ్రెస్ నాయకులు విమర్శలు గుప్పించారు. అయితే బీఆర్ఎస్ సభ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

# హైద్రాబాద్‌లో లారీ బీభత్సం



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

మియాపూర్ మెట్రో స్టేషన్ వద్ద ఓ లారీ బీభత్సం సృష్టించింది. అక్కడ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో హోంగార్డ్ మృతి చెందగా.. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. కూకట్‌పల్లి నుంచి మియాపూర్ వైపు వేగంగా వస్తున్న లారీ అదుపు తప్పి.. యూటర్న్ సమీపంలో ట్రాఫిక్ అంబ్రెల్లాను ఢీకొంది. దీంతో అక్కడ ట్రాఫిక్ విధుల్లో ఉన్న రాజవర్ధన్, వికేందర్, సింహాచలం తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం వీరిని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సింహాచలం మృతి చెందాడు. మరో ఇద్దరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ పరారీలో ఉన్నాడు. మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఘనంగా మహాదేవపుర దళిత సంఘం కార్యదర్శి విక్రమ్ పుట్టినరోజు వేడుకలు



**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

దళిత ఉద్యమ యువ నాయకుడు మహాదేవపుర దళిత సంఘం ప్రధాన కార్యదర్శి విక్రమ్ పుట్టినరోజు వేడుకలు మహాదేవపురం నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. విక్రమ్ ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ , జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే, పెరియార్, చిత్రపటాలకి పూలదండలు వేసి నివాళులర్పించి. ఘన నివాళి తెలిపారు. తర్వాత కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మహాదేవపుర దళిత సంఘం ప్రధాన కార్యదర్శి విక్రమ్ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలోని మహదేవపుర నియోజకవర్గంలోని ప్రతి వార్డ్ , జిల్లా పంచాయతీ, తాలూకు పంచాయతీ వాడవాడల మహాదేవపురం దళిత సంఘాన్ని ప్రతి జిల్లాలో విస్తరించి ప్రతి తాలూకాలో విస్తరించి ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం వారి కనీస వసతులు వారి హక్కుల కోసం పోరాటం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మహదేవపుర దళిత సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, మరియు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# బెట్టింగ్‌లకు పాల్పడిన ప్రోత్సహించిన కఠినంగా వ్యవహరిస్తాం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**హనుమకొండ: (జై భీమ్ న్యూస్)**

ఎవరైన క్రికెట్, ఇతరత్ర బెట్టింగ్‌లకు పాల్పడిన ప్రోత్సహించిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్‌లి హెచ్చరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో యువత బెట్టింగ్‌లపై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఓ ప్రకటన చేస్తూ ఇటీవల కాలంగా రాష్ట్రంలో సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో యువత అధికంగా క్రికెట్ బెట్టింగ్ యాప్‌ల మోజులో పడిలో వారి బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవడమే కాకుండా అప్పుల పాల్కె ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి సాధించడంతో ప్రతి ఒక్కరికి ఇంటర్ అందుబాటులోకి రావడంతో పాటు, సోషల్ మీడియా సైతం యువతకు మరింత చేరువ అయింది. తద్వారా మోసగాళ్ళ మోసపూరితమైన ప్రకటనలు, సందేశాలకు యువత ఆకర్షితుల్కె సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంగా ఆన్‌ల్కెన్ బెట్టింగ్ యాప్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ పాటు, ఇతరత్రా బెట్టింగ్‌ల వైపు యువత తొంగిచూడమే కాకుండా ఇంటి సభ్యులకు తెలియకుండా వీటిల్లో పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా పూర్తిగా నష్టపోవడంతో పాటు కొన్ని సందర్భాల్లో యువత బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఈ బెట్టింగ్ భూతాన్ని కట్టడి చేయాల్సిన బాధ్యత మనందరిపై వుందని. ముఖ్యంగా ప్రస్తుతం దేశంలో ఐపిల్ సిజన్ ప్రారంభం అయింది. ఇది దృష్టిలో వుంచుకోని తల్లిదండ్రులు సైతం తమ పిల్లలపై నిఘా పెట్టాలని, ముఖ్యంగా వారు క్రికెట్ మ్యాచ్‌లు ప్రసారం అయ్యే సమయాల్లో వారి ప్రవర్తతో పాటు, వారు సెల్‌ఫోన్లలో మాట్లాడే సంభాషణపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ సూచించారు.అలాగే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బెట్టింగ్‌లను కట్టడి చేసేందుకు గాను పెద్దఎత్తున చర్యలు చేపట్టడం జరిగిందని, ఇందుకోసం ప్రస్తుతం పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోవడంతో పాటు, టాస్క్‌ఫోర్స్‌తో పాటు ఇతర ప్రత్యేక బృందాలను వినియోగించుకొవడం జరుగుతోందని. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ సిజన్ ప్రారంభమయ్యే నాటి నుండి ఇప్పటి వరకు మొత్తం నాలుగు నాలుగు కేసుల్లో తొమ్మిడి మందిని అరెస్టు చేయడంతో వీరి బ్యాంక్ ఖాతాల్లో సూమారు 42లక్షల 68వేల మూడు వందల రూపాయల వరకు లావా దేవీలు జరిగినట్లుగా పోలీసులు గుర్తించారు. ప్రధానంగా క్రికెట్ బెట్టింగ్ వ్యవహరంలో వరంగల్ పోలీస్ కమిషనరెట్ పోలీసులు తొలిసారిగా క్రికెట్ బెట్టింగ్ బుకీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడకు చెందిన వీరమణికుమార్‌ను అరెస్టు చేయడం జరిగింది. ఈ నిందితుడి బ్యాంక్ ఖాతాల్లో సుమారు మూడున్నర కోట్ల రూపాయల సంబంధించిన లావా దేవీలు జరిగినట్లుగా పోలీసులు గుర్తించడం జరిగిందని. ఇకపై ఎవరైన బెట్టింగ్‌లను పాల్పడిన, పోత్సహించిన వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఎవరైన బెట్టింగ్‌లకు పాల్పడినట్లుగా సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని పోలీసు కమిషనర్ వెల్లడిరచారు.




## అమరావతిలో చంద్రబాబు ఇంటి నిర్మాణం

**వెలగపూడిలో నేడు భూమి పూజ**

**అమరావతి,ఏప్రిల్8(జై భీమ్ న్యూస్):**

రాష్ట్ర రాజధాని అమరావతిలో సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇంటి నిర్మాణం శంకుస్థాపనకు ముహూర్తం ఖరారు అయింది. బుధవారం ఉదయం శంకుస్థాపనలో భాగంగా భూమి పూజ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులు పాల్గొనున్నారు. వెలగపూడి సచివాలయం వెనుక ఈ9 రహదారి పక్కనే ఈ ఇంటి నిర్మాణం చేపట్టనున్నారు.తన ఇంటి నిర్మాణం ద్వారా రాజధాని అమరావతికి ఒక భరోసా, నమ్మకంగా ఉండాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. అందులోభాగంగా ఇటీవల అమరావతిలో ఐదు ఎకరాల స్థలాన్ని సీఎం చంద్రబాబు నాయుడు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు భూమి పూజ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబానికి పట్టు- వస్త్రాలు సమర్పించాలని గ్రామస్తులు నిర్ణయించారు. రాజధాని ఉద్యమ సమయంలో తమకు నారా భువనేశ్వరి ధైర్యం చెప్పారని గ్రామస్తులు గుర్తు చేసుకున్నారు. అలాగే అదే సమయంలో ఆమె తన గాజులను దానంగా అందజేశారని రైతులు వివరించారు. ఆ కుటు-ంబానికి తమ గ్రామం ఎంత ఇచ్చినా తక్కువేనని.. ఉడతా భక్తి కింద ఆ దంపతులకు పట్టు- వస్త్రాలు సమర్పిస్తామని వారు పేర్కొన్నారు. 2500 గజాల్లో రాజధాని ఇంటి నిర్మాణాన్ని సీఎం చంద్రబాబు చేపట్టనున్న సంగతి తెలిసిందే. కార్యాలయం, నివాసంలోపాటు కారు పార్కింగ్ తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని సీఎం చంద్రబాబు ఈ ఇంటి నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఇంకోవైపు.. ఈ నిర్మాణ స్థలాన్ని ఇటీ-వల నారా భువనేశ్వరి సైతం పరిశీలించిన విషయం విదితమే. గతంలో 2019 ఎన్నికలకు ముందు రాజధాని అమరావతికి మద్దతుగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ తాడేపల్లిలో ఇంటిని సైతం నిర్మించుకున్నారని ఆ పార్టీ నేతలు ఆర్కే రోజు, పేర్ని నాని తదితరులు ప్రకటించారు. రాజధాని అమరావతికి మద్దతుగా ఆయన ఈ నిర్మాణాన్ని చేపట్టారని వివరించారు. అలా ఆ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను ఆ పార్టీ గెలిచుకొంది. దీంతో ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆ కొద్ది రోజులకే రాష్ట్రానికి మూడు రాజధానులంటూ వైఎస్ జగన్ కీలక ప్రకటన చేశారు. దీంతో రాజధాని అమరావతికి భూములు ఇచ్చిన రైతులు ఉద్యమం చేపట్టారు. ఆ ఉద్యమం వందల రోజుల పాటు- కొనసాగింది. ఇక 2024లో ఎన్నికల్లో జరిగాయి. ఈ ఎన్నికల్లో కూటమిలోని పార్టీలు మొత్తం 164 స్థానాలకు -కై-వసం చేసుకున్నాయి. అనంతరం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. ఆ తర్వాత రాజధాని అమరావతి పనులు ఊపందుకున్నా సంగతి తెలిసిందే.

## మమతా బెనర్జీకి సుప్రీంలో ఊరట

**టీచర్ పోస్టుల సిబిఐ విచారణ అవసరం లేదని వెల్లడి**

**న్యూఢిల్లీ,ఏప్రిల్8(జై భీమ్ న్యూస్):**

మమతా బెనర్జీ నేతృత్వంలోని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో స్వల్ప ఊరటనిచ్చింది. ఉపాధ్యాయ నియామక కుంభకోణం కేసులో సీబీఐ దర్యాప్తు కోసం హైకోర్టు ఆదేశాలు ఇచ్చిన కొన్నింటిని సుప్రీంకోర్టు పక్కన పెట్టింది. అదనపు టీచర్ పోస్టుల సృష్టి కోసం బెంగాల్ కేబినెట్ తీసుకున్న నిర్ణయంలో సీబీఐ దర్యాప్తు అవసరం లేదని పేర్కొంది. నిపుణుల కమిటీతో చర్చలు జరిపిన తర్వాత విద్యాశాఖ అదనపు పోస్టులను సృష్టించిందని.. ఇందుకు గవర్నర్ ఆమోదం లభించిందని పేర్కొంది. అప్పుడు ఇందులో న్యాయపరమైన జోక్యం అవసరం లేదని సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది. 25,753 మంది ఉపాధ్యాయులు, ఉద్యోగుల నియామకానికి సంబంధించిన ఇతర అంశాలు, ఆరోపణలపై దర్యాప్తు కొనసాగుతుందని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రభుత్వ ప్రాయోజిత, ఎయిడెడ్ పాఠశాలల్లో 9 నుంచి 12 తరగతులకు ఉపాధ్యాయులతో పాటు- గ్రూప్ సీ, గ్రూప్ డీ స్టాఫ్ సిబ్బంది నియామకాల కోసం 2016లో బెంగాల్ సర్కారు రాష్ట్ర స్థాయి సెలక్షన్ పరీక్ష నిర్వహించింది. అయితే, 24,650 ఖాళీల భర్తీ కోసం చేపట్టిన ఈ రిక్రూట్‌మెంట్ పరీక్షకు 23 లక్షల మందికిపైగా హాజరయ్యారు. అనంతరం ఇందులో ఎంపిక ప్రక్రియ చేపట్టి 25,753 మందికి అపాయింట్ మెంట్ లెటర్లు సైతం అందించారు. ఖాళీల ఉన్న సంఖ్య కంటే ఎక్కువ మందిని నియమించడం పై వివాదం చెలరేగింది. ఉద్దేశపూర్వకంగానే అదనపు పోస్టులను సృష్టించి అక్రమంగా నియామకాలు చేపట్టారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ వ్యవహారంపై విచారణ జరిపిన కలకత్తా హైకోర్టు 2016 నాటి ఆ నియామక ప్రక్రియ చెల్లదంటూ తీర్పును వెలువరించింది. ఈ కేసులో అధికారుల పాత్ర, అవకతవకలపై దర్యాప్తు చేయాలని సీబీఐని ఆదేశించింది. దీనిపై బెంగాల్ సర్కారు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. గతంలో విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. సీబీఐ దర్యాప్తుపై స్టే విధించింది. అయితే, ఇప్పటికే 25,753 మంది టీ-చర్ల నియామకాలు చెల్లవని సుప్రీంకోర్టు ఇటీ-వల తీర్పును వెలువరించిన విషయం తెలిసిందే.

## తెలంగాణలో రాగల మూడురోజుల పాటు వర్షాలు

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక**

**హైదరాబాద్,ఏప్రిల్8(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో రాగల మూడురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నైరుతి, ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయువ్య దిశగా కదిలి.. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడన ప్రాంతం ఉందని తెలిపింది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం మధ్య ట్రోపోఆవరణం వరకు విస్తరించి ఉందని, ఈ అల్పపీడనం వచ్చే 24 గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉత్తర వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందని చెప్పింది. తర్వాత దిశను మార్చుకొని ఉత్తర-ఈశాన్య దిశగా తిరిగి.. రాగల 24గంటల్లో మధ్య బంగాళాఖాతంలో క్రమంగా బలహీనంగా పడే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. ఈ క్రమంలో మంగళవారం ములుగు, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. బుధవారం భూపాపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో వానలు పడుతాయని చెప్పింది. 11న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేటతో పాటు- పలు జిల్లాల్లో ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని తెలిపింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

## సహకార స్ఫూర్తిని ప్రతిబింబించేలా కార్యక్రమాలు

**విజయవాడ,ఏప్రిల్8(జై భీమ్ న్యూస్):**

ఐక్యరాజ్య సమితి 2025ను అంతర్జాతీయ సహకార సంవత్సరంగా గుర్తించిన నేపథ్యంలో వ్యూహాత్మక ప్రణాళిక ప్రకారం సహకార స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఏడాదంతా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులకు సూచించారు. కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన మంగళవారం 4వ జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం వర్చువల్‌గా జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సహకార సంస్థలు మెరుగైన ప్రపంచాన్ని నిర్మిస్తాయి అనే ఇతివృత్తంతో ఈ ఏడాదిని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా గుర్తించడం జరిగిందని.. సహకార, రెవెన్యూ, పంచాయతీరాజ్, వ్యవసాయం, పశుసంవర్థక తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రత్యేక కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. సుస్థిర అభివృద్ధి, సమ్మిళిత ఆర్థిక వ్యవస్థ, సామాజిక-ఆర్థిక అసమానతలను రూపుమాపడం తదితర లక్ష్యాల సాధనలో సహకార రంగం పోషిస్తున్న పాత్ర, సహకార ఉద్యమం ప్రాధాన్యత, సహకార సంఘాల ప్రయోజనాలు తదితరాలను తెలియజెప్పేలా సదస్సులు, ఎగ్జిబిషన్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, ర్యాలీలు, ఆరోగ్య శిబిరాలు, కార్యశాలలు నిర్వహించాలన్నారు. కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, రైతులకు పరపతితో పాటు- వివిధ అవసరాలను తీర్చడంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు (పీఏసీఎస్) పోషిస్తున్న పాత్రపై హైస్కూల్ స్థాయిలో వ్యాస రచన పోటీ-లు నిర్వహించాలన్నారు. డీసీఎంఎస్ పాత్రపై జిల్లాస్థాయిలో వర్క్‌షాప్ నిర్వహించాలని సూచించారు. స్వర్ణాంధ్ర ??? 2047 దార్శనికతకు అనుగుణంగా ప్రతి రంగంలోనూ 15 శాతం నిలకడైన వృద్ధి సాధనలో సహకార సంఘాలు, సహకార సంస్థల పాత్రపై పెద్దఎత్తున అవగాహన కల్పించాలన్నారు. అత్యంత పారదర్శకంగా ఎలాంటి లోటు-పాట్లకు తావులేకుండా కాగిత రహిత సేవలు అందించే లక్ష్యంతో పీఏసీఎస్‌ల కంప్యూటరీకరణ జరుగుతోందని.. జిల్లాలోని 131 పీఏసీఎస్‌లలో 99 పీఏసీఎస్‌ల కంప్యూటరీకరణ ఇప్పటికే పూర్తయినందున.. మిగిలిన వాటిని రెండు మూడు రోజుల్లో కంప్యూటరీకరించి, వాటిద్వారా కూడా ఆన్‌లైన్ సేవలు అందేలా చూడాలన్నారు. అదేవిధంగా 1,30,558 మంది ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల సభ్యుల్లో 79.87 శాతం మేర ఈ-కేవైసీ పూర్తయిందని తెలిపారు. సహకార సంఘాల ద్వారా నడుస్తున్న నాలుగు పెట్రోల్ బంక్‌లు, అయిదు పీఎం భారతీయ జన ఔషధి కేంద్రాల కార్యకలాపాల్లో పురోగతిపైనా సమావేశంలో చర్చించారు. వీటి అభివృద్ధికి కలెక్టర్ లక్ష్మీశ మార్గనిర్దేశర చేశారు. ?సమావేశంలో జిల్లా సహకార అధికారి, డీసీడీసీ సభ్య కన్వీనర్ డా. ఎస్.శ్రీనివాసరెడ్డి, జెడ్‌పీ సీఈవో కన్నమనాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, పౌర సరఫరాల మేనేజర్ ఎం.శ్రీనివాసరావు, జిల్లా పశుసంవర్థక అధికారి డా. ఎం.హనుమంతరావు, కేడీసీసీబీ లిమి-టె-డ్ జీఎం రంగబాబు, మిల్క్ యూనియన్ ఏజీఎం సీహెచ్ అన్వేష్, ఎఫ్‌సీఐ ప్రతినిధి రామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహ నిర్మ్మలన స్లొగన్స్ ను వాల్ పెయింట్




**ఎల్కతుర్తి: (జై భీమ్ న్యూస్)**

బాల్యవివాహ నిర్మూలన స్లొగన్స్ ను వాల్ పెయింట్ చేసిన షేర్ ఎన్జీఓ ఆధ్వర్యంలో సీ ఎలఎస్ఎంబి జగన్, టీ.గాయత్రి ఎల్కతుర్తి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో, గ్రామ పంచాయతీ వద్ద, ప్రధాన కూడలి దగ్గర, గుడి దగ్గర,చర్చి దగ్గర బాల్య వివాహ నిర్మూలన స్లొగన్స్ ని గ్రామ ప్రజలకు అవగాహనా కోసం వాల్ పెయింట్స్ వేశారు.

## యూనివర్సిటీ మహిళా కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశ పోస్టర్ ఆవిష్కరణ




**కేయూ క్యాంపస్: (జై భీమ్ న్యూస్)**

యూనివర్సిటీ మహిళా కళాశాల, సుబేదారి, ఏప్రిల్ 17, 2025న పూర్వ విద్యార్థుల సమావేశాన్ని నిర్వహించడానికి సిద్ధంగా ఉంది. సన్నాహాల్లో భాగంగా, కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి మరియు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం అధికారిక పూర్వ విద్యార్థుల పోస్టర్‌ను విడుదల చేశారు.పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాల ను 2012 -2013 విద్య సంవత్సరం లో ప్రారంభిచారు. ఇప్పటి వరకు 10 సంవత్సరాల కాలంలో 3000 మంది విద్యార్థినిలు పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకోవడం జరిగినది. సుమారుగా 400 మంది విద్యార్థులు ఈ కార్యక్రమం లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డడాక్టర్ జి. మధుశ్రీ, అధ్యాపకులు డాక్టర్ కె. భాగ్యలక్ష్మి, డా. కె. కవిత, డా. ఎ. రవీందర్, అన్నపూర్ణ విద్యార్థులు సమ్రీన్ (పొలిటికల్ సైన్స్) సౌమిత (ఎంసిఏ) సాహితీ (ఎంసిఏ) పాల్గొన్నారు. రాబోయే సమావేశం పూర్వ విద్యార్థులను తిరిగి కలుసుకోవడం, వారి విజయాలను జరుపుకోవడం మరియు వారి అల్మా మేటర్‌తో బంధాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

## రాళ్ల వర్షంతో తీవ్రంగా నష్టపోయిన పంటలు, ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలి

**హనుమకొండ: (జై భీమ్ న్యూస్)**

రాజుల కొత్తపల్లి గ్రామంలో సోమవారం రాత్రి కురిసిన భారీ రాళ్ల వర్షం కారణంగా గ్రామంలోని పంట పొలాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రైతులు తెలిపిన ప్రకారం సుమారు 80 శాతం వరకు పంట నష్టం జరిగింది అని తెలిపారు. వరి, మొక్కజొన్న, మిరప వంటి పంటలు పూర్తిగా నాశనమయ్యాయి. రాళ్ల వర్షంతో నేలకొరిగిన పొలాలు చూసి రైతులు దిగులుచెందుతున్నారు. ఈ నేపథ్యంలో, గ్రామస్థులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు సంబంధిత అధికారులు తక్షణమే గ్రామానికి వచ్చి సర్వే నిర్వహించాలి. నష్టానికి లోనైన ప్రతి ఒక్క రైతుకూ నిజమైన పంట నష్ట పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలి. కష్టాల్లో ఉన్న రైతులకు అండగా అధికారులు నిలబడాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పంట నష్ట బాధిత రైతులకు న్యాయం చేయాలని గ్రామ ప్రజలు, యువత, రైతు సంఘాలు కోరుతున్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

## ట్రంప్ టారిఫ్‌లతో మార్కెట్లు అల్లకల్లోలం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల వేటు ప్రపంచ మార్కెట్లలో అల్లకల్లోలం సృష్టిస్తోంది. వరుస నష్టాలతో ఇప్పటికే కుదేలైన మార్కెట్లు.. సుంకాల ప్రకంపనలతో సోమవారం మార్కెట్లు పేకమేడల్లా కుప్పకూలాయి. అమెరికా, యూరప్, ఆసియా స్టాక్ ఎక్స్ఛేంజిలు భారీ నష్టాలను చవి చూశాయి. ఈ ప్రభావంతో దలాల్ స్ట్రీట్‌లోనూ అమ్మకాల వెల్లువ చోటుచేసుకుంది. ఒక్క పూటలో ఓ దశలో దాదాపు రూ.20 లక్షల కోట్ల సంపద తుడిచిపెట్టుకుపోయింది. బిఎస్ఇ సెన్సెక్స్ ప్రారంభంలో 4000 పాయింట్లు పతనమైంది. తుదకు 2,227 పాయింట్లు లేదా 2.95 శాతం పతనమై 73,137కు దిగజారింది. ఇంట్రాడేలో 71,425.01 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. రోజంతా నష్టాల్లోనే కదలాడింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 742 పాయింట్లు లేదా 3.24 శాతం నష్టంతో 22,161కి పడిపోయింది. అన్ని రంగాల సూచీలు నష్టాలు చవిచూశాయి. ఐటి, లోహ, రియాల్టీ, ఆటో, ఫైనాన్షియల్ రంగాలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్-30లో కేవలం ఒకే ఒక్క సూచీ హిందుస్థాన్ యూనిలీవర్ మాత్రం స్వల్పంగా పెరగ్గా.. మిగతా అన్నీ నేలచూపులు చూశాయి. బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ రూ.14 లక్షల కోట్లు ఆవిరై.. రూ.389 లక్షల కోట్లకు పరిమితమైం ది. ఈ ఒక్క మార్చిలోనే మదుపర్ల సంపద ఏకంగా రూ.30 లక్షల కోట్లు హరించుకుపోయింది. మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు వరుసగా 3.63 శాతం, 3.88 శాతం చొప్పున పతనమయ్యాయి. భారీ నష్టాలతో మదుపర్లు లబోదిబోమన్నారు.

## రూపాయికి టారిఫ్‌ల సెగ



అమెరికా టారీఫ్ యుద్ధ అనిశ్చితులకు తోడు దిగుమతిదారుల నుంచి డాలర్లకు డిమాండ్ పెరగడంతో రూపాయి విలువ భారీగా పతనమయ్యింది. స్టాక్ మార్కెట్ల వరుస పతనం.. ఎఫ్ఐఐలు తరలిపోవడంతో రోజు రోజుకు ఒత్తిడిని ఎదుర్కొంటుంది. ఈ నేపథ్యంలోనే డాలర్‌తో రూపాయి మారకం విలువ ఏకంగా 38 పైసలు క్షీణించి 85.82కు దిగజారింది. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్సేంజీలో డాలర్‌తో రూపాయి విలువ 85.79 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 85.57-85.90 మధ్య కదలాడింది. ముడి చమురు బ్యారెల్ ధర 3.03 శాతం తగ్గి 63.59 వద్ద ముగిసింది. శుక్రవారం సెషన్‌లో రూ.3,483.98 కోట్ల ఎఫ్ఐఐలు తరలిపోయాయి. భారత్‌కు ట్రంప్ ప్రభుత్వం వ్యూహాత్మక భాగస్వామి అని గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి ప్రభుత్వ వర్గాలకు ట్రంప్ టారీఫ్‌ల చర్యలతో రూపాయి పతనం, మార్కెట్ల క్షీణతతోనైనా మేలుకొలుపు కావాలని నిపుణులు సూచిస్తున్నారు. రూపాయి పతనంతో దిగుమతి, దిగుమతి ఆధారిత ఉత్పత్తులు భారం కానున్నాయి. బంగారం ధర మరింత పెరగనుంది. అదే విధంగా ప్రభుత్వ విదేశీ అప్పు చెల్లింపులు భారంగా మారనున్నాయి. ఈ పరిణామాలు అంతిమంగా దేశ ఆర్థిక వ్యవస్థను మందగమనంలోకి నెట్టనున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## భారీ లాభాలతో దూసుకుపోతున్న స్టాక్ మార్కెట్లు!



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల ప్రకటన తర్వాత వరుసగా మూడు రోజులుగా క్షీణతను చూస్తున్న ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లు ఇప్పుడు కోలుకుంటున్నాయి. ఈ క్రమంలోనే ఏప్రిల్ 8న భారత స్టాక్ మార్కెట్లు భారీ లాభాలతో ప్రారంభమయ్యాయి. సెన్సెక్స్ 1200 పాయింట్ల లాభంతో ట్రేడైంది. అదే సమయంలో నిఫ్టీ కూడా 400 పాయింట్లు పెరిగింది. బ్యాంక్ నిఫ్టీ కూడా దాదాపు 800 పాయింట్లు పుంజుకుంది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 కూడా 1000 పాయింట్లకు పైగా లాభపడింది. ఈ క్రమంలో మార్కెట్లో ఎక్కడ చూసినా కొనుగోళ్లు కనిపిస్తున్నాయి. నిఫ్టీలోని యాభై స్టాక్స్ అన్నీ గ్రీన్ మార్క్‌లో ప్రారంభమై దూసుకెళ్తున్నాయి. దీంతో అనేక మంది మదుపర్లు లాభపడుతున్నారు. డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు మొత్తం ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్నాయి. నిన్న, భారత మార్కెట్ ప్రారంభమైన వెంటనే అది 3000 పాయింట్లు పడిపోయింది. 2024 ఎన్నికల తర్వాత ఒకే రోజులో ఇది అతిపెద్ద తగ్గుదల. నిన్న ఒక్కరోజు కేవలం 5 నిమిషాల్లోనే రూ.19 లక్షల కోట్ల నష్టాన్ని చూవి చూశారు ఇన్వెస్టర్లు. కానీ నేడు స్టాక్ మార్కెట్ తన గమనాన్ని మార్చుకుంది.



## మా కార్లపైనా సుంకాలు తగ్గించండి

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందం కింద భారత్‌లోకి దిగుమతి అవుతున్న కార్లపై జీరో సుంకాలు ప్రకటించాలని యూరోపియన్ యూనియన్ (ఈయూ) కోరుతోంది. అయితే ఆ చర్చలకు ఒక ముగింపు ఇచ్చే లక్ష్యంతో మోదీ ప్రభుత్వం సైతం తన ప్రతిపాదనలను మరింత ఆకర్షణీయంగా మార్చేందుకు సంసిద్ధత ప్రకటిస్తోంది. ప్రస్తుతం యూరప్ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న కార్లపై 100 శాతం సుంకం విధిస్తుండగా దాన్ని దశలవారీగా 10 శాతానికి తగ్గించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. దేశీయ పరిశ్రమను రక్షించడం కోసం దిగుమతి కార్లపై సుంకాన్ని కనీసం 30 శాతంగా కొనసాగించాలని ఒకపక్క పరిశ్రమ వర్గాలు కోరుతుండగా ప్రభుత్వం అందుకు భిన్నమైన వైఖరిపై సమాలోచనలు జరుపుతుండటం గమనార్హం. డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం దిగుమతి సుంకాలు తగ్గించాలని ఒత్తిడి పెంచుతున్న సమయంలోనే ఈయూ నుంచి కూడా అదే తరహా ప్రతిపాదన రావటం గమనార్హం. ఎవరి మాట నెగ్గేను: ఈయూ ప్రతిపాదనలకు ప్రభుత్వం తలొగ్గినట్టయితే అది ఫోక్స్‌వ్యాగన్, మెర్సిడెస్ బెంజ్, బీఎండబ్ల్యూ వంటి కంపెనీలతో పాటు ఈ ఏడాది దేశంలో విద్యుత్ కార్ల (ఈవీ) విక్రయాలు ప్రారంభించాలన్న ఎలాన్ మస్క్‌కు చెందిన టెస్లాకు కూడా ఒక ఘన విజయమే అవుతుంది. ఈయూ డిమాండ్లను గత వారం ఆటోమొబైల్ పరిశ్రమ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వం తెలియచేసింది. అయితే ఈ తాజా పరిస్థితులపై వ్యాఖ్యానించేందుకు వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రతినిధులు గాని, సియామ్ ప్రతినిధులు గాని నిరాకరించారు. వాస్తవానికి ఏటా 40 లక్షల కార్ల అమ్మకాలు నమోదయ్యే మన ఆటోమొబైల్ మార్కెట్ అత్యంత సురక్షిత మార్కెట్. మరోవైపు ఈవీలపై దిగుమతి సుంకాలు తగ్గించవద్దని టాటా మోటార్స్, మహీంద్రా.. ప్రభుత్వంతో లాబీయింగ్ చేస్తున్నాయి.

## దిగి వస్తున్న బంగారం ధరలు..?

అంతర్జాతీయంగా వివిధ కారణాల వల్ల బంగారం, వెండి ధరలు నిరంతరం హెచ్చుతగ్గులకు లోనవుతాయి. ప్రపంచవ్యాప్త డిమాండ్, కరెన్సీ మార్పిడి రేట్లు, వడ్డీ రేట్లు, ప్రభుత్వ విధానాలు, ప్రపంచ సంఘటనలు వంటి అంశాలు వాటి విలువను గణనీయంగా ప్రభావితం చేస్తాయి. పసిడి ప్రియులకు అదిరి పోయే శుభవార్త. భారత బులియన్ మార్కెట్‌లో గత ఐదారు రోజులుగా పసిడి ధరలు దిగి వస్తున్నాయి. ఇది వరకు భారీగా పెరిగిన బంగారం ధరలు.. ఇప్పుడు క్రమంగా నేల చూపులు చూస్తున్నాయి. మంగళవారం (ఏప్రిల్ 8న) ధరలకు బ్రేకులు పడ్డాయి. ప్రస్తుతం దేశీయంగా తులం బంగారం ధర రూ.90,370 వద్ద ఉంది అయితే బంగారం ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు. అంతర్జాతీయంగా వివిధ కారణాల వల్ల బంగారం, వెండి ధరలు నిరంతరం హెచ్చుతగ్గులకు లోనవుతాయి. ప్రపంచవ్యాప్త డిమాండ్, కరెన్సీ మార్పిడి రేట్లు, వడ్డీ రేట్లు, ప్రభుత్వ విధానాలు, ప్రపంచ సంఘటనలు వంటి అంశాలు వాటి విలువను గణనీయంగా ప్రభావితం చేస్తాయి. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.82,840 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,370 వద్ద కొనసాగుతోంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.82,840 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,370 వద్ద ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.82,990 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,520 వద్ద కొనసాగుతోంది. హైదరాబాద్‌లో చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.82,840 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,370 వద్ద కొనసాగుతోంది. విజయవాడలో చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.82,840 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,370 వద్ద ఉంది.బెంగళూరులో చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.82,840 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,370 వద్ద కొనసాగుతోంది. కోల్‌కతాలో చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.82,840 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,370 వద్ద కొనసాగుతోంది. బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి అంతర్జాతీయ ప్రామాణీకరణ సంస్థలు హాల్ మార్కులను ఇస్తాయి. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999 అని, 23 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 958 అని, 22 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 916 అని, 21 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 875 అని, 18 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 750 అని రాసి ఉంటుంది. చాలా వరకు బంగారం 22 క్యారెట్లలో అమ్ముడవుతుండగా, కొంతమంది 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తారు. క్యారెట్ 24 మించకూడదు. అలాగే క్యారెట్ ఎంత ఎక్కువగా ఉంటే బంగారం అంత స్వచ్ఛంగా ఉంటుంది.



## స్టాక్ మార్కెట్లకు దూరంగా ఉండండి!

**రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు**



రాహుల్ గాంధీ, యువతను స్టాక్ మార్కెట్ల నుండి దూరంగా ఉండమని హెచ్చరించారు. దేశంలో కేవలం 1% మంది మాత్రమే స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెడుతున్నారని, డబ్బులు సంపాదించడం ఒక భ్రమ అని ఆయన అన్నారు. ట్రంప్ సుంకాల వల్ల భారత ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని కూడా ఆయన పేర్కొన్నారు. స్టాక్ మార్కెట్లకు దూరంగా ఉండాలంటూ కాంగ్రెస్ అగ్ర నాయకుడు, లోక్‌సభ్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ముఖ్యంగా ఆయన యువతకు ఈ సూచన చేశారు. దేశంలో 1 శాతం జనాభా మాత్రమే స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెడుతోందని, స్టాక్ మార్కెట్ల నుంచి డబ్బులు సంపాదించడం అనేది ఒక భ్రమ అంటూ రాహుల్ పేర్కొన్నారు. ట్రంప్ సుంకాలు విధించిన తరువాత భారత ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని రాహుల్ గాంధీ అన్నారు. బిహార్ లోని బెగూసరాయ్‌లో జరిగిన సభలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్‌పై సుంకాలు విధించిన తరువాత స్టాక్ మార్కెట్లు కుప్పకూలుతున్నాయన్నారు. దేశంలో ఒక శాతం జనాభా మాత్రమే స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెడుతున్నారని, స్టాక్ మార్కెట్ల నుంచి డబ్బులు సంపాదించాలని అనుకోవడం భ్రమే అవుతుందన్నారు రాహుల్. అయితే ఈ డిజిటల్ యుగంలో చాలా మంది సులభంగా స్టాక్స్‌లో పెట్టుబడులు పెట్టిన నష్టపోతున్నారు. కొంతమంది నష్టాలను భరించలేక ఆత్మహత్య చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

## ఇద్దరు ఇంగ్లండ్ ఎంపిలను నిర్బంధించిన ఇజ్రాయిల్



లండన్ : ఇద్దరు ఇంగ్లండ్ ఎంపిలను ఇజ్రాయిల్ నిర్బంధించింది. ఈ విషయయాన్ని ఇంగ్లండ్ విదేశాంగ కార్యదర్శి డేవిడ్ లామీ తీవ్రంగా పరిగణించారు. ఇంగ్లండ్ మీడియా వెల్లడించిన వివరాల ప్రకరం అధికార లేబర్ పార్టీకి చెందిన యువాన్ యాంగ్, అబ్తిసామ్ మొహమ్మద్ అనే ఇద్దరు ఎంపిలు శనివారం లుటాన్ నుంచి ఇజ్రాయిల్‌కు వెళ్లారు. అక్కడ అధికారులు వీరిని అడ్డుకుని నిర్బంధించారు. అయితే కొంత సమయం తర్వాత విడిచిపెట్టారు. తమ భద్రతా దళాల కార్యకలాపాలను డాక్యుమెంట్ చేయడంతో పాటు తమపై వ్యతిరేకతను పెంచేందుకు ఈ ఎంపీలు తమ దేశం వచ్చారని ఇజ్రాయిల్ ఆరోపించింది. అందుకే వారి రాకను అడ్డుకున్నట్లు తెలిపారు. ఈ చర్యపై లామీ స్పందిస్తూ 'ఇజ్రాయిల్ పర్యటనకు వెళ్లిన యూకే పార్లమెంటరీ ప్రతినిధి బృందంలోని ఇద్దరు ఎంపిలను అక్కడి అధికారులు నిర్బంధించారు. ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. వారి చర్య తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మా ఎంపీలతో వారు ఈ విధంగా వ్యవహరించడం సరికాదు. ఇదే విషయాన్ని అక్కడి ప్రభుత్వంలోని నా సహచరులకు స్పష్టం చేశాను' అని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# సూపర్‌కింగ్స్‌కు సవాల్



వరుస ఓటములతో సతమతమవుతున్న చెన్నై సూపర్ కింగ్స్‌కు మంగళవారం పంజాబ్ కింగ్స్‌తో జరిగే పోరు సవాల్‌గా మారింది. ఈ సీజన్‌లో చెన్నై పేలవమైన ఆటతో నిరాశ పరుస్తోంది. ఒక్క మ్యాచ్‌లోనూ మెరుగైన ప్రదర్శన చేయలేక పోతుంది. వరుసగా మూడు మ్యాచుల్లో ఓడి హ్యాట్రిక్ పరాజయాలను మూటగట్టుకుంది. ఇలాంటి స్థితిలో పంజాబ్‌తో జరిగే పోరు జట్టుకు కీలకంగా తయారైంది. ప్లేఆఫ్ అవకాశాలను సజీవంగా ఉంచుకోవాలంటే ఇకపై జరిగే ప్రతి మ్యాచ్‌లోనూ గెలవాల్సిన స్థితి చెన్నైకి నెలకొంది. కీలక ఆటగాళ్ల వైఫల్యం జట్టుపై ప్రభావం చూపుతోంది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ జట్టును ముందుండి నడిపించడంలో విఫలమవుతున్నాడు. కెప్టెన్‌గా, బ్యాటర్‌గా రుతురాజ్ ప్రభావం చూపలేక పోతున్నాడు.కిందటి మ్యాచ్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగిన డెవోన్ కాన్వే కూడా నిరాశ పరిచాడు. రచిన్ రవీంద్ర కూడా వరుస వైఫల్యాలు చవిచూస్తున్నాడు. శివమ్ దూబె కూడా స్థాయికి తగ్గ ఆటను కనబరచ లేకపోతున్నాడు. ఇలా కీలక ఆటగాళ్లందరూ చేతులెత్తేస్తుండడంతో చెన్నైకి వరుస ఓటములు తప్పడం లేదు. ఈ మ్యాచ్‌లోనూ వీరు తమ తమ బ్యాట్‌లకు పని చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒకప్పుడూ ఐపిఎల్‌లో ఎదురులేని శక్తిగా కొనసాగిన చెన్నై ఈ సీజన్‌లో మాత్రం అత్యంత పేలవమైన ఆటతో నిరాశ పరుస్తోంది. అగ్రశ్రేణి ఆటగాళ్లతో కూడిన చెన్నైకి ఈసారి ఏదీ కలిసి రావడం లేదు. ప్రతి మ్యాచ్‌లోనూ పేలవమైన ఆటతో తేలిపోతోంది. ఇకపై జరిగే మ్యాచుల్లోనైనా చెన్నై మెరుగైన ప్రదర్శన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మహేంద్ర సింగ్, రవీంద్ర జడేజా, అశ్విన్ వంటి సీనియర్లు జట్టుకు అండగా నిలవక తప్పదు. ధోనీ అనుభవాన్ని రుతురాజ్ సద్వినియోగం చేసుకోవాలి. ఇదిలావుంటే ఇప్పటికే మూడు మ్యాచుల్లో ఓటమి పాలైన చెన్నై ఆత్మవిశ్వాసం పూర్తిగా దెబ్బతిన్నది. ఈ నేపథ్యంలో చెన్నై తీవ్ర ఒత్తిడిలో కూరుకుపోయింది. ఈ స్థితి నుంచి బయట పడాలంటే చెన్నై సర్వం ఒడ్డి పోరాడక తప్పదు. మరోవైపు పంజాబ్ కింగ్స్ ఈ మ్యాచ్‌లో ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో పంజాబ్ సమతూకంగా కనిపిస్తోంది. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే బ్యాటర్లు, బౌలర్లకు జట్టులో కొదవలేదు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ జట్టును ముందుండి నడిపిస్తున్నాడు. ఓపెనర్ ప్రభ్‌సిమ్రాన్ సింగ్ ఫామ్‌లో ఉండడం జట్టుకు కలిసి వచ్చే అంశంగా చెప్పొచ్చు. నెహాల్ వధేరా, మ్యాక్స్‌వుల్, శశాంక్ సింగ్, చాహల్, మార్కొ జాన్సెన్, అర్ష్‌దీప్ సింగ్ తదితరులతో పంజాబ్ బలంగా కనిపిస్తోంది. దీనికి తోడు సొంత గడ్డపై ఆడుతుండడం మరింత కలిసి వచ్చే అంశంగా చెప్పొచ్చు.

# చరిత్ర సృష్టించిన కోహ్లి



టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లి అరుదైన ఘనత సాధించాడు. టీ20ల్లో 13,000 పరుగులు మైలు రాయిని అందుకున్న తొలి భారత ప్లేయర్‌గా రికార్డులెక్కాడు. ఐపీఎల్-2025లో వాంఖడే వేదికగా ముంబై ఇండియన్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో 17 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద విరాట్ ఈ ఫీట్‌ను అందుకున్నాడు. 386 ఇన్నింగ్స్‌లలో కోహ్లి ఈ రేర్ ఫీట్‌ను నమోదు చేశాడు. ఓవరాల్‌గా ఐదో క్రికెటర్‌గా విరాట్ నిలిచాడు. ఈ అరుదైన ఫీట్ సాధించిన జాబితాలో కోహ్లి కంటే ముందు క్రిస్ గేల్ (455 ఇన్నింగ్స్‌ల్లో 14562 పరుగులు), అలెక్స్ హేల్స్ (490 ఇన్నింగ్స్‌ల్లో 13610), షోయబ్ మాలిక్ (514 ఇన్నింగ్స్‌ల్లో 13557), కీరన్ పోలార్డ్ (617 ఇన్నింగ్స్‌ల్లో 13537) ఉన్నారు. అయితే ఇన్నింగ్స్‌ల పరంగా ఈ ఫీట్ సాధించిన రెండో క్రికెటర్ మాత్రం కోహ్లినే కావడం గమనార్హం. కాగా ఐపీఎల్-2025లో విరాట్ తన సూపర్ ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. ఈ మ్యాచ్‌లో కూడా కోహ్లి హాఫ్ సెంచరీ సాధించాడు. 60 పరుగులతో కోహ్లి తన బ్యాటింగ్‌ను కొనసాగిస్తున్నాడు. అంతకుముందు కేకేఆర్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో కూడా విరాట్(59) హాఫ్ సెంచరీతో రాణించాడు.

# ఇంగ్లాండ్ కెప్టెన్‌గా హ్యారీ బ్రూక్

ఇంగ్లాండ్ యువ క్రికెటర్ హ్యారీ బ్రూక్ (26) జోశ్ బట్లర్ నుంచి కెప్టెన్సీ పగ్గాలు అందుకోనున్నాడు. 26 ఏండ్ల హ్యారీ బ్రూక్ ఇంగ్లాండ్ వన్డే, టీ20 జట్లకు కెప్టెన్‌గా వ్యవహరిస్తాడని ఇంగ్లాండ్, వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) తెలిపింది. 2025 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ పరాజయానికి బాధ్యత వహిస్తూ జోశ్ బట్లర్ కెప్టెన్సీ నుంచి వైదొలిగిన సంగతి తెలిసిందే. మే ఆఖర్లో స్వదేశంలో వెస్టిండీస్‌తో జరిగే టీ20, వన్డే సిరీస్‌తో కెప్టెన్‌గా హ్యారీ బ్రూక్ ప్రయాణం ఆరంభం కానుంది. 'ఇంగ్లాండ్ వైట్‌బాల్ కెప్టెన్‌గా ఎంపిక కావటం నిజమైన గౌరవం. చిన్న వయసులో క్రికెట్ ఆడుతున్నప్పుడు యార్క్‌షైర్, ఇంగ్లాండ్‌కు ఆడాలని స్వప్నించేవాడిని. ఇప్పుడే జాతీయ జట్టును నడిపించే అవకాశమే లభించింది. ఇది నాకు ఓ గొప్ప అవకాశం' అని బ్రూక్ అన్నాడు. హ్యారీ బ్రూక్ 26 వన్డేల్లో 34 సగటుతో 816 పరుగులు చేశాడు. 44 టీ20ల్లో 28.50 సగటుతో 798 పరుగులు చేశాడు. 24 టెస్టుల్లో 58.48 సగటుతో 2281 పరుగులు చేసిన హ్యారీ బ్రూక్ ఇంగ్లాండ్ నయా సూపర్‌స్టార్‌గా ఎదుగుతున్నాడు. స్వదేశీ టెస్టు సీజన్‌కు సన్నద్ధం అయ్యేందుకు ఐపీఎల్18కు బ్రూక్ దూరం కావటంతో అతడిపై బీసీసీఐ రెండు సీజన్ల పాటు నిషేధం విధించిన సంగతి తెలిసిందే.



# బెంగళూర్ ఉత్కంఠ విజయం



ఐపిఎల్‌లో భాగంగా సోమవారం ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 12 పరుగుల తేడాతో ఉత్కంఠ విజయం సాధించింది. తొలుత బ్యాటిం గ్ చేసిన బెంగళూరు 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 221 పరుగుల భారీ స్కోరును సాధించింది. ఓపెనర్ విరాట్ కోహ్లి 42 బంతుల్లో 8 ఫోర్లు, రెండు సిక్స్‌లతో 67 పరుగులు చేశాడు. కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడిన రజత్ పటిదార్ 32 బంతుల్లోనే 4 సిక్స్‌లు, ఐదు ఫోర్లతో 64 పరుగులు సాధించాడు. లివింగ్‌స్టోన్ మరోసారి నిరాశ పరిచాడు. అతను ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరాడు. ఇక వికెట్ కీపర్ జితేశ్ శర్మ విధ్వంసక ఇన్నింగ్స్ ఆడాడు. 19 బంతుల్లోనే 4 సిక్సర్లు, రెండు ఫోర్లతో 40 పరుగులు చేసి అజేయంగా నిలిచా డు. తర్వాత భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ముంబై ఇండియన్స్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 209 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది. కెప్టెన్ హార్దిక్ పాండ్య 15 బంతుల్లోనే 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 42, తిలక్ వర్మ 29 బంతుల్లోనే 4 ఫోర్లు, నాలుగు బౌండరీలతో 56 పరుగులు చేసినా ఫలితం లేకుండా పోయింది. బెంగళూరు బౌలర్లు కీలక సమయంలో వికెట్లు తీసి జట్టుకు విజయం సాధించి పెట్టారు.

# చరిత్ర సృష్టించిన బోపన్న

భారత టెన్నిస్ దిగ్గజం రోహన్ బోపన్న చరిత్ర సృష్టించాడు. ఎటిపి మాస్టర్స్-1000 టోర్నీ డబుల్స్ విభాగంలో అద్భుత విజయం సాధించి ఈ టోర్నీ చరిత్రలో అతి పెద్ద వయసులో ఒక మ్యాచ్ గెలుపొందిన ఆటగాడిగా రికార్డు పుటల్లోకెక్కాడు. ఈ క్రమంలో కెనడాకు చెందిన డానియెల్ నెస్టర్‌ను అధిగమించాడు. 2017లో మాడ్రిడ్ మాస్టర్స్‌లో గెలుపొందే నాటికి డానియెల్ వయసు.. 44 ఏళ్ల 8నెలలు. మొనాకో వేదికగా జరుగుతున్న మాంటే కార్లో మాస్టర్స్‌లో బోపన్న అమెరికాకు చెందిన బెన్ షెల్టన్‌తో కలిసి బరిలోకి దిగాడు. రౌండ్-32లో ఫ్రాన్సిస్కో సెరుండొలో, అలెజండ్రో తబిలో జంటతో తలపడి 6-3, 7-5తో విజయం సాధించారు. ఈ మ్యాచ్ సుమారు 71 నిమిషాల సేపు సాగింది. బోపన్న, షెల్టన్ జోడి ఎటిపి ర్యాంకింగ్స్‌లో 14వ స్థానంలో కొనసాగుతోంది. వయసు పైబడుతున్న కొద్ది రాటుదేలుతున్న ఆటగాళ్లలో బోపన్న ఒకరు. 2024 సీజన్‌లో మాథ్యూ ఎబ్డెన్ జతగా డబుల్స్‌లో చెలరేగి ఆడిన అతడు ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్ గెలుపొందాడు. దాంతో, ఆ ఏడాది ఏటీపీ డబుల్స్ ర్యాంకింగ్స్‌లో నంబర్ 1 స్థానం సాధించాడు బోపన్న. దీంతో అతి పెద్ద వయసులో అగ్రస్థానాన్ని సొంతం చేసుకున్న ఆటగాడిగా రికార్డు సృష్టించాడు.



# కోహ్లి, పటీధర్ అదరహో..

ఐపిఎల్ సీజన్-18లో భాగంగా వాంఖడే స్టేడియం సోమవారం జరిగిన లీగ్ మ్యాచ్ హోరాహోరీగా సాగింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబయి ఇండియన్స్ జట్ల మధ్య చివరి బంతి వరకు ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో బెంగళూరు జట్టు 12 పరుగుల తేడాతో గెలిచింది. బెంగళూరు నిర్దేశించిన 222 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ముంబయి జట్టు చివరి బంతి వరకు పోరాడి 209 పరుగులకే పరిమితమైంది. ఆఖరి 6 బంతుల్లో విజయానికి 19పరుగులు చేయాల్సిన ముంబయి జట్టును కృనాల్ పాండ్యా అద్భుత బౌలింగ్‌తో కట్టడి చేశాడు. ఆ ఓవర్లో మూడు వికెట్లు పడగొట్టి ముంబయి గెలుపును బెంగళూరుకు ఖాయం చేశాడు. దీంతో ఈ సీజన్‌లో ముంబయి జట్టు ఐదు మ్యాచుల్లో నాల్గో ఓటమిని చవిచూడగా.. బెంగళూరు జట్టు మూడో గెలుపుతో పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో నిలిచింది. అంతకుముందు బ్యాటర్లు చెలరేగారు. విరాట్ కోహ్లి (67), కెప్టెన్ రజత్ పటిదార్ (64) అర్ధసెంచరీలతో రాణించారు. వీరిద్దరూ ముంబయి బౌలర్లను ఉతికి ఆరేశారు. బుమ్రా రీ ఎంట్రీతో ముంబయి బౌలింగ్ గాడిలో పడుతుందని భావించినా ప్రయోజనం లేకపోయింది. దీంతో బెంగళూరు జట్టు నిర్ణీత 20ఓవర్లలో 5 వికెట్లు నష్టానికి 221 పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. పిచ్ నుంచి బ్యాటర్లకు సహకారం లభించకపోవడంతో ముంబయి బౌలర్లపై బెంగళూరు బ్యాటర్లు విరుచుకుపడ్డారు. టాస్ గెలిచిన ముంబయి కెప్టెన్ హార్దిక్ పాండ్యా బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో ఆర్సిబి బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ తొలి ఓవర్లోనే బౌల్ట్ బౌలింగ్‌లో అవుటై వెనుదిరిగాడు. వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు దిగిన దేవదత్ పడిక్కల్(37) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. దీపక్ చాహర్ బౌలింగ్‌లో 4 కొట్టిన విరాట్.. ఆపై బౌల్ట్ బౌలింగ్‌లోనూ రెండుసార్లు బంతిని బౌండరీకి పంపాడు. విల్ జాక్స్ వేసిన 5వ ఓవర్లో కోహ్లి ఫోర్ కొట్టగా ఆర్సీబీ స్కోర్ 50కి చేరింది. దీపక్ చాహర్ వేసిన 6వ ఓవర్లో పడిక్కల్ వరుసగా 6, 6, 4 బదడంతో 20 పరుగులు వచ్చాయి. దాంతో, ఆర్సీబీ పవర్ ప్లేలో వికెట్ నష్టానికి 73 పరుగులు చేసింది. జోరు మీదున్న పడిక్కల్‌ను విఘ్నేష్ పుత్తుర్ అవుట్ చేశాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ రజత్ పటిదార్ కూడా తన ట్రేడ్ మార్క్ షాట్లతో అలరించాడు. కోహ్లిని, లివింగ్‌స్టోన్‌ను వెంట వెంటనే అవుట్ చేసిన హార్దిక్ పాండ్యా బెంగళూరు జోరుకు బ్రేకులు వేశాడు. వికెట్లు పడినా పటిదార్ మాత్రం వేగం తగ్గించలేదు. మరోవైపు జితేష్ (40నాటౌట్) కూడా చివర్లో మెరుపులు మెరిపించాడు. దీంతో ఆర్సిబి నిర్ణీత 20ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 221 పరుగులు చేసింది. ముంబయి బౌలర్లలో హార్దిక్ పాండ్యా, బౌల్ట్ రెండేసి వికెట్లు పడగొట్టారు. విఘ్నేష్ పుత్తుర్ ఒక్కో వికెట్ పడగొట్టాడు. జస్ప్రీత్ బుమ్రా తప్ప మిగిలిన బౌలర్లందరూ ఓవర్‌కు 10కి పైగానే పరుగులు సమర్పించుకున్నారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రజత్ పటీధర్‌కు దక్కింది.




జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## జాక్ మిస్సవుతున్న కిక్స్ ఇవే



టిల్లు సిరీస్ తర్వాత సిద్దు జొన్నలగడ్డ చేస్తున్న సినిమాగా జాక్ మీద ఈపాటికి భారీ అంచనాలు నెలకొనాలి. అయితే బయట అంత ఫీవర్ కనిపించడం లేదు. బుక్ మై షోలో టికెట్ల అమ్మకాలు ట్రెండింగ్ లోకి రాలేదు. పూర్తి స్థాయిలో అన్ని సెంటర్స్ ఓపెన్ కాలేదు కాబట్టి అప్పుడే కంక్లూజన్ కు రాలేం కానీ ఏదో మిస్ అవుతోందనే అనుమానం ఫ్యాన్స్ లో లేకపోలేదు. దానికి కారణమేంటో చూద్దాం. జాక్ ట్రైలర్ బాగానే ఉంది. ఓ రెండు బూతు పదాలు తప్పిస్తే ఫిర్యాదు చేసేంత బ్యాడ్ కంటెంట్ లేదు. సిద్దు మార్కు కామెడీ డైలాగులు పెట్టిన బొమ్మరిల్లు భాస్కర్ ఈసారి యాక్షన్ ఎపిసోడ్లు జొప్పించాడు. వాటిలో కూడా ఫన్ ఉంది.సమస్య ఎక్కడంటే పాకిస్థాన్ తీవ్రవాదులను పట్టుకునే ఇన్వెస్టిగేటివ్ టీమ్ నేపధ్యాన్ని తీసుకోవడం మాస్ కి త్వరగా రీచ్ కావడం లేదు. ఎందుకంటే ఈ పాయింట్ ని సీరియస్ గా చెప్పిన ఎందరో దర్శకులు దాన్ని డ్రై చేశారు. కానీ భాస్కర్ వెరైటీగా దానికి ఎంటర్ టైన్మెంట్ జోడించడమే జాక్ ని కొత్తగా మార్చింది. డీజే టిల్లులో నేహా శెట్టి, టిల్లు స్క్వేర్ లో అనుపమ పరమేశ్వరన్ గ్లామర్ పరంగా వాటికి ప్లస్ అయ్యారు. కానీ జాక్ లో వైష్ణవి చైతన్యని హోమ్లీగా ప్రెజెంట్ చేశారు. సో యూత్ లో తను వేగంగా రిజిస్టర్ కాలేకపోతోంది. తనకు సంబంధించిన ట్విస్టులు కొత్తగా ఉంటాయని చెప్పడం చూస్తే ఏదో దాచారేమో. పబ్లిసిటీ పరంగా జాక్ అన్ని ఫార్మాలిటీస్ పూర్తి చేసుకుంటోంది. అయితే సిద్దు మార్కు వైరల్ ప్రమోషన్లు ఏమైనా జరిగితే బాగుండేదనేది అభిమానుల అభిప్రాయం. ఇందులో నిజం లేకపోలేదు. సంక్రాంతికి వస్తున్నాంకి అనిల్ రావిపూడి చూపించిన ఫార్ములాని ఇంకో రకంగా వాడితే బాగుండేది.

## 'టాక్సిక్'ని తక్కువంచనా వేస్తున్నారా



వచ్చే ఏడాది మార్చి 26, 27 తేదీల్లో క్లాష్ అయ్యేందుకు రెడీ అవుతున్న నాని ప్యారడైజ్, రామ్ చరణ్ పెద్దిల గురించే అందరూ మాట్లాడుతున్నారు కానీ వీటికన్నా వారం ముందు మార్చి 19 రాబోతున్న టాక్సిక్ ని తక్కువంచనా వేస్తున్న వైనం సోషల్ మీడియాలో కనిపిస్తోంది. ఏడు రోజుల గ్యాప్ ఉన్నా సరే యష్ ని సులభంగా తీసుకోవడానికి లేదు. ఎందుకంటే ఉత్తరాది మార్కెట్ లో కెజిఎఫ్ పుణ్యమాని యష్ కు భారీ డిమాండ్ ఉంది. ఆ కారణంగానే బాలీవుడ్ నుంచి కియారా అద్వానీని హీరోయిన్ గా తీసుకోవడం ద్వారా దర్శకురాలు గీతూ మోహన్ దాస్ తెలివైన ఎత్తుగడ వేశారు.గతంలో వచ్చిన టాక్సిక్ టీజర్ మీద నెగటివ్ ఫీడ్ బ్యాక్ ఎక్కువగా వచ్చిన నేపథ్యంలో ముందస్తుగా దాని మీద ఎలాంటి అంచనాలు పెట్టుకోవాలో అర్థం కాని అయోమయం బయ్యర్ వర్గాల్లో ఉంది. అయితే యష్ పుట్టినరోజు కోసం ఏదో ఒక అప్డేట్ ఇవ్వాలి కాబట్టి హడావిడిగా కట్ చేసిన వీడియో తప్ప అసలు కంటెంట్ కు దానికి సంబంధం లేదని బెంగళూరు రిపోర్ట్. ఎవరూ ఊహించనంత యాక్షన్ విజువల్స్ తో టాక్సిక్ రూపొందుతోందని ఇన్ సైడ్ టాక్. నయనతార పాత్రకు సైతం చాలా ప్రాధాన్యం ఉంటుందని, తనకు హీరోకు మధ్య ఉన్న బాండింగ్ కథలో కీలకమైన మలుపులకు కారణమవుతుందని అంటున్నారు సో నార్త్ స్టేట్స్ లో టాక్సిక్ నుంచి ప్యారడైజ్, పెద్దిలకు ఆషామాషీ పోటీ అయితే ఉండదు.

## బాలయ్య ఫార్ములా... తమన్నాకు కలిసొచ్చింది



ఈ నెల విడుదల కాబోతున్న నోటెడ్ సినిమాల్లో ఓదెల 2 బిజినెస్ పరంగా మంచి క్రేజ్ సంపాదించుకుంది. టీజర్ రాక ముందు వరకు దీని గురించి ప్రేక్షకుల్లో పెద్దగా అవగాహన లేదు. ఎందుకంటే ఓదెల రైల్వేస్టేషన్ గా వచ్చిన మొదటి భాగం నేరుగా ఓటిటి రిలీజ్ జరుపుకోవడం, కొంచెం ఏ సర్టిఫికెట్ కంటెంట్ వల్ల కామన్ ఆడియన్స్ కి ఎక్కువ రీచ్ కాలేదు. కానీ నిర్మాత కం రైటర్ సంపత్ నంది ఈసారి థియేటర్ ని టార్గెట్ చేసుకుని మిల్కీ బ్యూటీ తమన్నాని ఎంచుకోవడం సినిమా ఇమేజ్ పెంచడానికి బాగా ఉపయోగపడింది. రిలీజ్ కు ముందే మొత్తం రికవర్ అయిపోయి లాభాలు కూడా వచ్చాయన్న టాక్ ట్రేడ్ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. అంకెల సంగతి పక్కనపెడితే ఓదెల 2 మీద ఇంత బజ్ ఏర్పడడానికి కొన్ని కారణాలు కనిపిస్తున్నాయి. మొదటిది బాలయ్య అఖండలో అఘోరా క్యారెక్టర్ ని జనం రిసీవ్ చేసుకున్న తీరుని సంపత్ నంది బాగా స్టడీ చేశాడు. ఎలాంటి భీభత్స రూపం లేకుండా హుందాగా దాన్ని బోయపాటి శీను డిజైన్ చేసిన తీరుని స్ఫూర్తిగా తీసుకుని తమన్నా పాత్రకు రూపకల్పన చేసినట్టు కనిపిస్తోంది. వీటికి తోడు శివుడి సెంటిమెంట్, కాశి బ్యాక్ డ్రాప్, గ్రామ దేవతలు, దెయ్యాలు, ఊళ్ళో హత్యలు ఇలా కంప్లీట్ ప్యాకేజీగా రూపొందించిన వైనం మాస్ జనాల్లో ఆసక్తి రేపుతోంది. ఆ నమ్మకమే బయ్యర్లను ఎక్కువ రేట్లు పెట్టేందుకు పురికొల్పుతోంది. కాంపిటీషన్ పరంగా చూసుకునే ఓదెల 2కి మరుసటి రోజు కళ్యాణ్ రామ్ అర్జున్ సన్నాఫ్ వైజయంతితో పాటు ప్రియదర్శి సారంగపాణి జాతకం వస్తున్నాయి. అయితే మూడు దేనికవే సంబంధం లేని జానర్లు కావడం వల్ల టాక్ పాజిటివ్ గా ఉంటే చాలు జనాలు వస్తారు. మండు వేసవిలో వినోదం కోసం ఎదురు చూస్తున్న ఆడియన్స్ కి ఈ నెలలో హరిహర వీరమల్లు, కన్నప్ప, ఘాటీ లాంటి ప్యాన్ ఇండియా సినిమాలు మిస్సయినప్పటికీ ఇప్పుడొచ్చేవి ఆ కొరత తీరుస్తాయనే నమ్మకమైతే నిర్మాతల్లో ఉంది. ఓదెల 2 మల్టీ లాంగ్వేజెస్ లో విడుదల చేస్తున్నారు. హిందీ వెర్షన్ సైతం బాగా పే చేస్తుందనే ధీమా మేకర్స్ లో ఉంది.




# తెలుగమ్మాయికి బాలీవుడ్ ఛాన్స్

తెలుగమ్మాయిలకు తెలుగులో ఆశించిన అవకాశాలు రావు కానీ.. వాళ్లు వేరే భాషల్లోకి వెళ్లి సత్తా చాటుతుంటారు. అంజలి, ఆనంది, శ్రీదివ్య, కలర్స్ స్వాతి లాంటి వాళ్లు తమిళంలో ఎంత మంచి పేరు సంపాదించారో తెలిసిందే. ఐతే తెలుగుమ్మాయిలు ఎక్కువగా తమిళంలోకే వెళ్తుంటారు కానీ.. హిందీలో అవకాశాలు అందుకోవడం మాత్రం అరుదే.ముందు తరంలో జయప్రద, శ్రీదేవి లాంటి వాళ్లు ఇందుకు మినహాయింపు. తర్వాతి తరంలో హిందీలో ఛాన్సులు సంపాదించిన వాళ్లు కనిపించరు. ఐతే ఇప్పుడు అనన్య నాగళ్ళ బాలీవుడ్ ఛాన్స్ అందుకోవడం విశేషం. తెలుగులో ఎక్కువగా చిన్న సినిమాలే చేసిన ఈ అమ్మాయికి ఇప్పుడు బాలీవుడ్ మూవీలో అవకాశం అందుకున్నట్లు సమాచారం. బాలీవుడ్ పేరున్న నిర్మాణ సంస్థల్లో ఒకటైన ఏక్తా ఎంటర్టైన్మెంట్స్ బేనర్లో అనన్య తొలి హిందీ చిత్రం చేస్తుండడం విశేషం. పైగా ఇది హీరోయిన్ ఓరియెంటెడ్ మూవీ అట. రాకేశ్ జగ్గి అనే దర్శకుడు ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాడు. ఈ సినిమా ఇప్పటికే 50 శాతం పైగా చిత్రీకరణ కూడా పూర్తి చేసుకుంది. ఇందులో అనన్య గిరిజన యువతిగా పెర్ఫామెన్స్‌కు స్కోప్ ఉన్న పాత్ర చేస్తోందట.

## అందమైన 'గోదారి గట్టుపైన..'

మేమ్ ఫేమస్‌తో అలరించిన హీరో సుమంత్ ప్రభాస్ ఒక ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో రాబోతున్నారు. ఈ చిత్రం రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ కు ఫస్ట్ వెంచర్. ఎంఆర్ ప్రొడక్షన్స్ షార్ట్ ఫిల్మ్‌లతో పాపులరైనా సుభాష్ చంద్ర దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. నిధి ప్రదీప్ కథానాయికగా అరంగేట్రం చేస్తుండగా, జగపతి బాబు ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. సోమవారం నిర్మాతలు ఈ సినిమా టైటిల్ 'గోదారి గట్టుపైన'ను ప్రకటించారు. ఇది సంక్రాంతికి వస్తున్నాం సినిమాలోని హిట్ పాట ద్వారా ఇప్పటికే ప్రజాదరణ పొందిన టైటిల్. టైటిల్ లోగో విజువల్ ఆసక్తికరంగా ఉంది. పోస్టర్ ప్రశాంతమైన గోదావరి ప్రాంతాన్ని అందంగా చూపించింది. గోదావరి జిల్లాల వేల్పూరు, రేలంగి, భీమవరం నేపథ్యంలో సెట్ చేయబడిన స్వచ్ఛమైన చిత్రానికి గోదారి గట్టుపైన అని పేరు పెట్టామని చిత్ర దర్శకుడు చెప్పారు. ప్రస్తుతం గోదారి గట్టుపైన సినిమా షూటింగ్ జరుపుకుంటోంది.





## 'ఎక్స్'లో సమంత రీఎంట్రీ..

హీరోయిన్ సమంత కొంతకాలం క్రితం తన 'ఎక్స్'ఖాతాని తొలగించారు. అయితే సమంత మళ్లీ ఎక్స్‌లోకి రీ ఎంట్రీ ఇచ్చారు. ప్రస్తుతం వెండితెరకు దూరంగా ఉంటున్నారు. హీరోయిన్ పాత్రను పక్కన పెట్టిన ఆమె.. నిర్మాతగా ఇండస్ట్రీలో కొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు. 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' అనే బ్యానర్‌పై ఆమె సినిమాలు నిర్మిస్తున్నారు. ఈ బ్యానర్‌లో మొదట రానున్న సినిమా 'శుభం'.ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్‌ని ఆమె ఎక్స్‌లో తొలి పోస్ట్‌గా పెట్టారు. 'పెద్ద కలలతో.. మా చిన్న ప్రేమను మీకు అందిస్తున్నాం' అంటూ సమంత ఈ పోస్ట్‌కి క్యాప్షన్ పెట్టారు. ఈ సినిమాను అందరూ ఆదరిస్తానరని, ఇది నిజంగా తనకు ఎంతో ప్రత్యేకమైందని.. ఇదో గొప్ప ప్రారంభమని సమంత పేర్కొన్నారు. సమంత ఎక్స్‌లో రీ ఎంట్రీ ఇవ్వడంపై ఆమె అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సమంత చివరిగా విజయ్ దేవరకొండతో కలిసి 'ఖుషీ' సినిమాలో కనిపించారు. ఇక ఆమె తదుపరి చిత్రం 'మా ఇంటి బంగారం'. ఈ సినిమాకి కూడా సమంతనే నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా పోస్టర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEE,TV.COM